Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 179 విశాఖపట్నం, 27 ఏప్రియల్ 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

వెల్నెస్ సెంటర్‌ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): లక్షల రూపాయలతో నిర్మించిన అనకాపల్లి మండలం ఏసీనికాడ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్(వెల్నెస్ పంచాయతీ బిఆర్‌టి నగర్‌లో 25.50 సెంటర్) ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర వైద్యానికి ఎటువంటి మందులు అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ లక్ష్యంతో ఈ వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నెరవేరేలా వైద్యులు (మిగతా 2లో)

జగనన్న వసతి దీవెన నిధుల విడుదల

ఆంధ్రప్రదేశ్ లో భావితరాలను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దే గొప్ప ఉద్దేశంతో జగనన్న వసతి దీవెన పథకం ప్రారంభించామని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. చదువుకున్న శక్తి గురించి తాను ప్రత్యేకంగా

చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. కులాల చరిత్రను, కుటుంబాల పరిస్థితిని మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని అన్నారు. పేదరికం సంకెళ్లను తెంచేసే అస్త్రం చదువొక్కటేనని ఆయన స్పష్టం (మిగతా 2లో)

భవిష్య సంపదగా మేధో హక్కులు నిలుస్తాయి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భవిష్యత్ తరాలకు నిజమైన సంపదగా మేధో హక్కులే నిలుస్తాయని ఎన్ఎస్‌టి ఎల్ డైరెక్టర్ వై.శ్రీనివాస రావు అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏయూ రసాయన శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ మేధో హక్కుల దినోత్సవ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస రావు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ మనం సాధించిన పేటెంట్‌లను కమర్షియల్ చేయడం ఎంతో అవసరమన్నారు. తద్వారా సంపదను సృష్టించడం సాధ్యపడుతుందని, ఈ దిశగా ఆవిష్కర్తలు ఆలోచన చేయాలని సూచించారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నూతన ఆవిష్కరణలకు, దేశీయంగా ఉత్పత్తిని పెంచడానికి అవసరమైన సహకారం అందిస్తోందన్నారు. పేటెంట్‌తో పాటు బ్రాండింగ్, ట్రేడ్ మార్క్ వంటివి చాలా అవసరమన్నారు. నేడు (మిగతా 2లో)

భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వార్డులలో చాలా చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉన్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 19వ వార్డు పరిధి లోని లాస్సెన్స్ బే కాలనీలో సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో చెత్తతోపాటు భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. "క్లాప్" వాహనాల ద్వారా చెత్త సేకరణ పక్కాగా జరుగుతున్నప్పుడు వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా రోడ్డుపై ఎందుకుంటుందని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆరా తీశారు. సచివాలయ శానిటరీ కార్యదర్శులు వారి పరిధిలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎంవిపి సైతుబజార్ (మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.



(మొదటి పేజీ తరువాయిలు)

వెల్నెస్ సెంటర్ ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

వ్యవహరించాలని కోరారు. ఆస్పత్రిలో మందులు కొరత రాకుండా చూసుకోవాలని అమర్నాథ్ అధికారులు ఆదేశించారు.

అనంతరం కసింకోట పంచాయతీ కార్యాలయ ఆవరణలో శంకర నేత్రాలయ ఏర్పాటుచేసిన యాత్ర వైద్య శిబిరాన్ని మంత్రి అమర్నాథ్ సందర్శించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ ఎల్లపు రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి శెట్టి జగన్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ సందపగా మేధో హక్కులు నిలుస్తాయి

తమ ప్రతిభతో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలు, పేటెంట్లు సాధించడంలో ప్రతిభ చూపుతున్నారన్నారు. ఎన్ఎస్టిఎల్ సైతం తన ప్రస్థానాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ప్రారంభించిందన్నారు.

ఏయూ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ ఐపిఆర్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఐపిఆర్‌పై ఆధారపడి ఉంటుందన్నారు. ఇప్పటికే ఏయూ 70 పేటెంట్‌లను దరఖాస్తు చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తోందన్నారు.

కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరవు, ఆచార్య శ్యామల తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ నుంచి పేటెంట్‌లు సాధించిన డాక్టర్ చందన లక్ష్మి, డాక్టర్ అపరంజలను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం తరపున ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రావును సత్కరించారు.

జగనన్న వసతి దీవెన నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి

చేశారు. చదువు విలువ తెలిసిన ప్రభుత్వంగా ఈ నాలుగేళ్లు రాష్ట్రంలో విద్యార్థులకు అండగా నిలబడుతూ వస్తున్నామని వివరించారు.

పిల్లల చదువుల కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా అప్పులపాలు కాకూడదనే సదుద్దేశంతో జగనన్న వసతి దీవెన పథకం తీసుకొచ్చామని జగన్ వివరించారు. రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదని అనేక పథకాలు అమలు చేస్తున్నామని, జగనన్న వసతి దీవెన కూడా అందులో ఒకటిని తెలిపారు. ఈ పథకం కింద ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాలో నేరుగా డబ్బు జమ చేస్తున్నట్లు జగన్ పేర్కొన్నారు. ఐటీఐ చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ. 15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.20 వేలు జమ చేస్తున్నామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ లోని 9,55,662 మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.912.71 కోట్లు ఈ రోజు (బుధవారం) జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత బటన్ నొక్కి నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని వివరించారు. ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని జగన్ తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వివరించారు.

చంద్రబాబుపై విమర్శలు..

వచ్చిరాని ఇంగ్లిష్ లో రిపబ్లిక్ టీవీకి ఓ ముసలాయన ఇంటర్వ్యూ ఇచ్చారని ముఖ్యమంత్రి జగన్ పరోక్షంగా చంద్రబాబును విమర్శించారు. ఆయన మాటలు వింటుంటే తనకు పంచతంత్రం కథ గుర్తుకొచ్చిందని చెప్పారు. నరమాంసం రుచి మరిగిన పులి వృద్ధాప్యంలో మాంసం తినడం మానేశానని అబద్ధాలు చెబుతూ మనుషులను నమ్మించాలని ప్రయత్నిస్తోందని చెప్పారు. నాలుగు నక్కలను వెంటేసుకుని, నలభై ఏళ్ల ఇండస్ట్రీ (అనుభవం) ఉందంటూ అడవిలో బాటసారులను నమ్మించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

అబద్ధాలు చెప్పే వారిని, మారిపోయామని చెప్పే మోసగాళ్లను, వెన్నుపోటు పొడిచే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని పంచతంత్రం కథలోని నీతిని గుర్తించాలని జగన్ వివరించారు. ఈ కథ వింటే నారా చంద్రబాబే గుర్తుకొస్తాడని జగన్ తెలిపారు. ఇటీవల ఓ సభలో చంద్రబాబు మరోమారు 'బాబు కావాలంటే బాబు రావాలి' అని చెప్పాడు. ఆయన మాటలు వింటుంటే.. ఆయనకు ఈ జన్మలో బుద్ధి రాదని తనకు అనిపించిందని జగన్ చెప్పారు.

భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించండి

వద్ద ఫుట్ పాత్ ను దాటి దుకాణదారులు ఆక్రమణలు చేపడుతున్నారని వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం, ఐటి సెజ్ ప్రాంతాన్ని పరిశీలించారు. రోడ్లు స్లీపింగ్ సరిగా చేయడం లేదని, ప్రధాన రోడ్లతో పాటు ఏఫీ రోడ్లు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయని, రోడ్డుకు ఇరువైపులా భవన నిర్మాణ వ్యర్థాలతో పాటు పిచ్చి మొక్కలు అధికంగా ఉన్నాయని, ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి శుభ్రపరచాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు చాలా వరకు ఎండిపోయాయని వాటి స్థానంలో కొత్త మొక్కలు వేయాలన్నారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వం అంటే ప్రజలపై పన్నులు వేయడమా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణ ప్రజలపై జగన్ రెడ్డి ప్రభుత్వం 600 శాతం ఆస్తి పన్ను పెంచేలా ముందుకు పోతుందని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు పన్నులను చెల్లించేందుకు ఇల్లు అమ్ముకునే దుస్థితిని జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న సంక్షేమ ప్రభుత్వం అంటే భారీగా ప్రజలపై పన్నులు పెంచడమేనా? అని వెంకటరావు ప్రశ్నించారు. సంస్కరణల పేరుతో కేంద్రం చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పన్నుల విధానాల్లో మార్పులు తెస్తుందని, గత మూడు సంవత్సరాలు కాలంగా 659 కోట్లు భారం వేశారని 50 శాతం పెంచిన ప్రభుత్వం ఈ ఏడాది మరో 15% పెంచిందని, ప్రజలను మభ్య పెట్టేందుకు ముందస్తు పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని మోసం చేస్తుందని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. ఇంటి పన్ను వసూలు కోసం డిమాండ్ నోటీసు ఇచ్చాక ఒక ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ ఒకటి నుండి వచ్చే మార్చి లోపు ఎప్పుడైనా పన్ను చెల్లించే వెసులుబాటు ఉంటే ఇప్పుడు జూన్ జూలై లోపు కట్టకపోతే 24% వడ్డీతో పన్నులు వసూలు చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని ఇలా దౌర్జన్యంగా వసూలు చేయడం తగదని వెంకటరావు అన్నారు. ఇల్లు లేని వారికి ఇల్లు ఇస్తామని, ఇల్లు నిర్మించుకునే వారికి ప్రోత్సహాకాలు ఇస్తామని ఘనంగా చెబుతున్న పాలకులు ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి శిక్ష అనే పన్నులు పెంచుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చట్ట విరుద్ధంగా చెత్త పన్నును విధించే చెత్త ప్రభుత్వాలని నిరూపించుకున్నాయని వెంకటరావు ఆగ్రహం వ్యక్తపరిచారు. ఆస్తి పన్నులోనే చెత్త పన్ను ఉంటుందని, అందుకే రసీదు లేకుండాచెత్త పన్ను వసూలు చేస్తున్నారని, చెత్త పన్ను విషయ%ళ%లో వాణిజ్య సంస్థలను బెదిరించి బలవంతంగా వసూలు చేస్తున్నారని, సంక్షేమ రాజ్యం అంటే చెత్త మీద, నీళ్ల మీద పన్నులు వేయడమేనా? మంచినీటి కుళాయిలకు మీటర్లు పెట్టి దోచుకోవడానికి జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఆస్తి పన్ను వసూళ్లను మున్సిపల్ అధికారులు ప్రజలపై ఒత్తిడి పెంచుతున్నారని, వార్డు వాలంటీర్లు, సచివాలయల ఉద్యోగులను ఇళ్లకు పంపి పన్ను చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని, వీధుల్లో ఆస్తుల జప్తుకు వాహనాలను తిప్పుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కుళాయి కనెక్షన్లు తొలగించడం వంటి దుందుడుకు చర్యలకు పాల్పడు తున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.

పంచాంగం

గురువారం 27-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : శు. సప్తమి ఉ. 12.41
నక్షత్రం : పునర్వసు ఉ. 06.35
వర్జ్యం : ప. 03.28 ల 05.14

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

సంక్షేమానికి స్ఫూర్తిదాయకం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సంక్షేమ పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కొప్పాక గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంట అమర్నాథ్ కు చిరునవ్వుతో స్వాగతం పలికారు.

గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి కుళాయిలు కావాలని స్థానికులు అభ్యర్థించడంతో మంత్రి అమర్నాథ్ వెంటనే స్పందించి పది నుంచి 15 రోజుల వ్యవధిలో కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వివిఆర్ నగర్ లో పైపులైన్ డ్రైన్లు నిర్మించాలని కాలనీ నేతలు మంత్రి అమర్నాథ్ ను కోరగా, వెంటనే వాటిని ఏర్పాటు చేయాల్సిందిగా వాటర్ వర్క్స్ ఏ ఈ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వమైనా ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిందా? అని ప్రశ్నించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందాలన్న లక్ష్యంతో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి, వారి ద్వారా లబ్ధిదారులకు నేరుగా లబ్ధి మొత్తాన్ని అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, పథకాలను పక్కాగా అమలు చేస్తున్న అందుకే, ప్రజాప్రతినిధులు ధైర్యంగా గడపగడపకు రాగలుగుతున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రజలకు మేలు చేయాలన్న తపనతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలా వరకు పరిష్కరించానని అమర్నాథ్ చెప్పారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బుడుమూరి శ్రీను చిత్రపటానికి ఘన నివాళులు

మంచి వ్యక్తిని కోల్పోయాం పెద్దకర్మలో బుడుమూరి కుటుంబ సభ్యులు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి స్థానిక నాయకులు బుడుమూరి శ్రీనివాసరావు పెద్దకర్మను పెదగదిలి తన స్వగృహము నందు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విశాఖ నగరపాలక సంస్థ నగర మేయర్ గోల గాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, జిల్లా పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు, స్థానిక అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అందరితో మంచిగా కలిసి మెలిసి ఉంటూ, చాలామందికి ఉపాధి కల్పించి అందరి మన్ననలు పొందిన వ్యక్తి మా మధ్య లేకపోవడం బాధాకరమని పెద గదిలి అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు, బుడుమూరి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పేర్కొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో రెచ్చిపోయిన నక్సల్స్

బాంబు దాడిలో 11మంది పోలీసులు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో నక్సలైట్లు భారీ దాడికి పాల్పడ్డారు. నక్సలైట్లు ఐఈడీలను పేల్చివేశారు. ఈ పేలుడులో 11 మంది జవాన్లు అమరులయ్యారు.

అమరవీరుల్లో 10 మంది డీఆర్జీ జవాన్లు ఉండగా, ఒకరు డ్రైవర్ కూడా మృతి చెందారు. పేలుడు తర్వాత ఆ ప్రాంతాన్ని సీల్ చేశారు. ఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ సిబ్బందిని రప్పించారు.

తెలంగాణ ఆత్మ గౌరవ పోరాటం" తెలంగాణ రాష్ట్ర సమితి" ఏర్పాటు దినోత్సవం (ఏప్రిల్ 27)

తెలంగాణ కు ఒక చరిత్ర ఉంది. అస్తిత్వముంది. సంస్కృతి ఉంది. ఆత్మగౌరవం ఉంది. కానీ కుట్రలకు బలైంది. తిరిగి పొందడానికి సుదీర్ఘ పోరాటం చేసింది. చివరకు విజయం సాధించింది. విజయం సాధించే క్రమంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. ఉన్న పదవులను వదిలిపెట్టి తెలంగాణ ఉద్యమాన్ని ముందుపెట్టారు. తెలంగాణ ప్రజల లో చైతన్యం తెచ్చారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (తెరాస) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్థాపనే ఏకైక లక్ష్యంగా ఏర్పడింది. 2001 ఏప్రిల్ 27 న కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్పటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి తెరాసను ఏర్పాటు చేశారు . తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టినవారు కేసీఆర్ ఒక్కడు. అయన వెంట చెప్పుకోదగ్గ మరో నాయకుడు లేడు. తన ఆలోచనలు వ్యూహాలు అన్ని మేనల్లుడు తన్నీరు హరీష్ రావు తోనే పంచుకున్నారు. ఉద్యమ క్రమంలో 1969 ఉద్యమ నాటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్త పడ్డారు. నిజాం మనుమరాలు సలీమా బాషా (అస్మత్ బాషా కుమార్తె), ఆమె కుమార్తె రఫత్‌ఖా ఆజంపురాలు తెలంగాణకు మద్దతు ప్రకటించారు. పాతబస్తీలోని ముస్లిం వర్గాలు తెలంగాణకు వ్యతిరేకం కాదని అన్నారు. 2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజి నివాసం జలదృశ్యం లో టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుంది. సుదర్శన్ రావు, నాయిని నర్సింహారెడ్డి, హన్మంతరావు, గాదె ఇన్నయ్య, వి. ప్రకాశ్ , నిమ్మ నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, గొట్టె భూపతి, మందాడి సత్యనారాయణరెడ్డి, హరీశ్ రావు తదితరులు ఆనాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు ఏడాదికి పైగా జలదృశ్యం లోనే టీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు సాగాయి. 2001 మే 17న కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు బీజం వేసింది. జెఎంఎం చీఫ్ , అప్పటి జార?ండ్ సీఎం శిబూసొరెన్ తో మీటింగ్ కు టీడీ గెస్టుగా హాజరయ్యారు. కొన్ని ఘటనల తరువాత తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకలాపాలు నందినగర్ , హైదరాబాద్ లోని కేసీఆర్ నివాసానికి మారాయి. ఆరు నెలల తర్వాత ఎమ్మెల్యే కాలనీలోని మాజీ మంత్రి వేదంతరావు ఇంటికి పార్టీ కార్యాలయాన్ని మార్చారు. 2004లో వైఎస్ ప్రభుత్వం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ప్రస్తుతం తెలంగాణ భవన్ ఉన్న స్థలాన్ని టీఆర్ఎస్ కు కేటాయించింది. 2006లో తెలంగాణ భవన్ ను ప్రారంభించారు.

పార్టీకి సైద్ధాంతిక భూమిక కల్పించడం దగ్గర్నుంచి కార్యాచరణను నిర్దేశించడం వరకు , తెలంగాణ సమాజాన్ని, దేశ రాజకీయ వ్యవస్థ స్వభావాన్ని లోతుగా అధ్యయనం చేసి, అర్థం చేసుకుని, తెలంగాణ ఉద్యమ వ్యూహానికి రూపకల్పన చేశారు. స్ట్రీట్ ఫైట్ స్థానంలో స్టేట్ ఫైట్ ఉండాలని , అందుకు వాహకంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని తీర్చిదిద్దారు. అప్పటి తెలంగాణ రాజకీయ పరిస్థితుల్లో అదొక సాహసోపేతమైన సూత్రీకరణ. తెలంగాణ రాష్ట్ర సమితి సత్తా, దానికి తెలంగాణ ప్రజలలో ఉన్న ఆదరణ కు కృష్ణుంగా అవగతం చేసుకోవడం వలననే2004 లోక్ సభ, శాసనసభ ఎన్నికల ముందు కెసిఆర్ పార్టీ తో, అవగాహనకు సర్దుబాటుకు ఎంతో కృషి చేశారు. నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింపజేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడం . యూపీఏ కామన్ మినిమమ్ ప్రొగ్రాంలో తెలంగాణ అంశం చేర్చడంలో టీఆర్ఎస్ విజయం సాధించింది. తెలంగాణకు అనుకూలంగా దాదాపు 36 పార్టీలు లేఖ ఇవ్వడంలో టీఆర్ఎస్ పార్టీ కృషి చేసింది. కేసీఆర్ చచ్చుడో తెలంగాణ చచ్చుడో' అంటూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఆయన దీక్షతో తెలంగాణలో ఉద్యమం ఉధృతం అయింది. దీంతో దిగివచ్చిన యూపీఏ2 ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రక్రియ ప్రారంభిస్తామంటూ 2009 డిసెంబర్ 9న ఒక ప్రకటన చేసింది. కానీ, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో డిసెంబర్ 23న ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది. తెలంగాణ ఏర్పాటుపై అందరి అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ దశలో టీఆర్ఎస్ మిగిలిన పార్టీలతో కలిసి తెలంగాణ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడింది. పొలిటికల్ జేఏసీ ప్రత్యేక తెలంగాణ కోసం కేంద్రంపై ఒత్తిడిని తీవ్రం చేసింది. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో టీఆర్ఎస్ తలపెట్టిన మహా గర్జనకు 20 లక్షల మంది హాజరు అయ్యారు . శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పణ తర్వాత 2011 జనవరి నుంచి టీఆర్ఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. మొత్తం మీద రాష్ట్ర స్థాపనే ధ్యేయంగా పార్టీని స్థాపించిన ఉద్యమ నేత కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణలోని సంఘాలు, విద్యార్థులు, రాజకీయ నేతల సహాయంతో ఉధృతంగా ఉద్యమం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను చవిచూసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఫక్తు రాజకీయ పార్టీగా మారింది.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా 2013 అక్టోబర్‌లో తెలంగాణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభ, 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. మరో వైపు 2014 ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరుగగా, మే 16న ఫలితాలు వచ్చాయి. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను టీఆర్ఎస్ 63, 11లోక్‌సభ స్థానాలను గెలుపొందింది. దీంతో తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావంతో పాటు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018 డిసెంబర్‌లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొంది రెండో సారి అధికారంలోకి రావడంతో కేసీఆర్ రెండో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తర్వాత కాలంలో టి ఆర్ ఎస్ భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) గా రూపాంతరం చెందింది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9499833108.

విశాఖ సమాచారమ్

గురువారం 27-04-2023

చెన్నై విజయనగర పేలెస్ లో ప్రాణం పోసుకున్న ఏవిఎం స్టూడియో

ఏవిఎం స్టూడియో. చలనచిత్ర రంగంలో ఒక వెలుగు వెలిగిన గొప్ప స్టూడియో.

భూకైలాస్ చిత్ర నిర్మాణంతో దేశవ్యాప్తంగా గొప్ప పేరు పొందిన సంస్థ. తెలుగు తమిళ భాషల్లో ఎన్నో చలన చిత్రాలను రూపొందించిన ఈ ఏవిఎం స్టూడియో ఎక్కడ ప్రాణం పోసుకుంటో తెలుసా? ఈ సంస్థకు పునాది నిలచిందిమన విజయనగరమే నని ఎంతమందికి తెలుసు? చెన్నైలో విజయనగర రాజులు నివసించే పేలస్సు ఏవిఎం స్టూడియోగా రూపాంతరం చెందిందన్న విషయం చాల మందికి తెలియదు. కాని ఇది నిజం. చెన్నైలో వున్న విజయనగరం పేలస్ స్టూడియోగా ఎలా రూపాంతరం చెందిందో ఇప్పుడు తెలుసుకుందాం.ఒక సారి ఆ చరిత్ర ను నెమరువేసుకుందాం.

చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర మన విజయనగరం రాజులది. వారి జీవన శైలి, ధాతృత్వం, ధీరత్వం నిజంగా నేటి తరానికి తెలియక పోవడం దురదృష్టం. చరిత్ర పుటల్లో నిబిడీకృతమైపోయిన ఈ ఇతివృత్తం గురించి ఒకసారి తెలుసుకుందాం.

విజయనగరం రాజులకు ఇప్పుడు చెన్నై అని పిలుస్తున్న అప్పటి మద్రాస్ కు ఎంతో అవినాభావ సంబంధముంది. మద్రాస్ చరిత్రలో విజయనగర రాజుల కీర్తి అజరామరమయింది. మద్రాస్ టౌన్ హాల్, మౌంట్ రోడ్లు వాటర్ ఫౌంటన్, అడయార్ లో గురుద్వార్ వంటి ఎన్నో చారిత్రిక కట్టడాల్లో విజయనగర రాజుల కృషి వుంది. బ్రిటిష్ పాలకులతో 'మహారాజా' బిరుదు పొంది 13గన్స్ సెల్యూట్ పొందిన భారతీయ రాజుల్లో విజయనగరం పాలకులు ఒకరు. విజయనగర రాజుని 'వార్మింగ్ ప్రిన్స్ ఆఫ్ మద్రాస్ ' అని బ్రిటిష్ వారు పిలుచుకొనేవారు. అటువంటి కీర్తి ప్రతిష్టలు కలిగిన పూసపాటి వంశీయులు చెన్నైలో వుండేందుకు ఒక పేలస్ ను కట్టుకున్నారు. అడియార్ నదిన్ను ఎదురుగా సుందరమైన మండవేలి అనే ప్రాంతం లో ఒక అందమైన పేలస్ ను నిర్మించుకున్నారు. కొన్నాల్లు విజయనగర రాజుల అతిధి గృహంగా వుండేది. తరువాత ఈ బంగళాలో విజయనగర రాజులు నివాసం వుండేవారు. ఎంతో అందంగా నిర్మించిన ఈ పేలస్ లో ఖరీదైన సోఫాలు, కార్పెట్లు, ఫర్నీచర్,దీపస్థంబాలు వుండేవి. రవివర్మ చిత్రాలు ఈ పేలస్ గోడలకు అలంకరించివుండేవి. ఈ బిల్డింగ్ ఆరోజుల్లో అంతయ్యత ఖరీదైన భవనంగా మద్రాస్లో ప్రఖ్యాతి గాంచింది. 1930 ప్రాంతంలో పూసపాటి అలక్ నారాయణ్ గజపతిరాజు - IV ఈ భవనంలో కాపురముండేవారు. రాచరికపు గొప్పలకు, ముచ్చట్లకు, బ్రిటిష్ వారి మైత్రికి ఈ భవనం వేదికయింది.రాచటివితో ఎంతో అందంగా కనిపించే అలక్ నారాయణ్ రాజు గారిని చూసేందుకు అడియార్ ప్రాంత ప్రజలు పడిగాపులు పడేవారట.

ఇంత గొప్ప రాజుగారికి కూడ కొన్ని సమస్యలువెంటాడేవట. కుటుంబ కలహాలు, మానవీయ సంబంధాలతో తలెత్తిన గొడవలు సున్నిత మనస్కుడైన అలక్ నారాయణ్ గారిపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ బాధలను తట్టుకోలేక పోయిన రాజుగారు ఒకరోజు ఈ భవనం బాల్కనీ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. అప్పట్నుంచి దేదీప్యమానంగా వెలిగిన ఈ పేలస్ లో చీకట్లు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులంతా విజయనగరం వెళ్ళిపోయారు. ఇక్కడ నౌకర్లు తప్ప ఎవరూవుండేవారుకాదు. అలక్ నారాయణ్ గారి ఆత్మ ఈ భవనం లో తిరుగుతుందని ఒక పుకారు లేవనెత్తారు. నిజాలు కన్నా పుకార్లను ఇట్టే నమ్మే జనం ఈ పుకారును అలానే నమ్మేసారు. దీంతో ఆభవనంలో జననంచారం కరువయింది. ఎవరూ నివాసం వుండేవారుకాదు. గానాభజానాలతో నిత్యం కళకళలాడే ఈ పేలస్ బూత్ బంగ్లా గా మారిపోయింది. ఈ పేలస్ వైపు రావలంటేనే ప్రజలు భయపడేవారట. పరిస్థితి అలా మారిపోయింది.

అప్పుడప్పుడే చలనచిత్ర పరిశ్రమ చెన్నై లో వేళ్ళూరుకొంటున్న రోజులవి. అప్పటికే రెండు మూడు సినిమాలు తీసి చేతులు కాల్చుకున్న వ్యాపారి ఏ.వి.మైయప్పన్ దృష్టిలో ఈ భవనం పడింది. ఏ.వి.ఎం.వి గ్రామఫోన్ రికార్డ్, కొడాక్ ఫొటో ఫిల్మ్ విక్రేతగా అప్పటికే చెన్నైలో వ్యాపారం చేస్తున్న మైయప్పన్ సినిమాలు తీయాలని నడుంకట్టారు. సినిమా తీసే స్థుడియోలు దక్షిణాదిన లేకపోవడంతో తన తొలి సినిమాను కలకత్తాలో తీసారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో లోన్లే తీసిన ఈ సినిమా ఆశించిన లాభాలను తెలేకపోయింది. తరువాత రెండో సినిమా కూడ అక్కడే తీసారు. ఇది కూడా దెబ్బేసింది. తరువాత మూడో సినిమా పూణే లో నిర్మించారు. ఈ మూడు సినిమాలు మైయప్పన్ కు నష్టాలనే మిగిల్చాయి. అయినా పట్టువదలని విక్రమార్కుడులా సినిమా నిర్మాణాన్ని వదల్లేదు. కలకత్తా పూణేలు వెళ్ళి చిత్రాలు నిర్మించేకంటే ఇక్కడే ఒక స్టూడియో పెడితే ఎలావుంటుందని ఆలోచించారు మైయప్పన్. ఆ ఆలోచన కు కార్యరూపం ఇచ్చి బెంగులూరులో ఒక స్టుడియోని పెట్టారు. ఎందుకో గ్రుప్తి అనిపించలేదు. సరిగ్గా ఆ సమయంలోనే మన విజయనగరం పేలస్ ఆయన కంట్లో పడింది. ఈ పేలెస్ ను వాడుకోవాలని నిర్ణయించుకున్నారు. దెయ్యాలు తిరుగాడే ఈ భవనంలో నువ్వేమి చేస్తావ్ అని మిత్రులు అడ్డుపడ్డారు. ఎవరి మాట వినకుండా ఈ భవనం గురించి వాకాబు చేయడం మొదలుపెట్టారు. విజయనగరం రాజులతో మాట్లాడి ఈ భవనాన్ని అద్దెకు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. 350 రూపాయల అద్దెకు మాట్లాడుకున్నారు. భవనం తలుపులు తెరచి చూసారు. ఎంతో విలువైన వస్తువులు కనిపించాయి. వీటినన్నిటినీ ఒక గదిలో పెట్టేసి తాళమేసి యజమానికిచ్చేసారు. ఆ గది తప్ప మిగతావి వాడుకుంటానని చెప్పి అద్దె తగ్గించమని ప్రాధేయపడ్డారు.

సకల నదీ జలాలతో మహా రుద్రాభిషేకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16 ఆదివారం నాడు హైదరాబాద్ కన్వెన్షన్ లో నిర్వహించిన సకల నదీజలాల మహా రుద్రాభిషేకం కార్యక్రమానికి అపూర్వస్పందన లభించింది. అనేక ప్రదేశాలనుంచి బ్రాహ్మణోత్తములు పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేశారు.146 నదు లతో ఆ పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించడం జీవితం లో ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం లో పాల్గొనడం గొప్ప అనుభూతిగా భావిస్తున్నామని మరోసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వ హించమని అనేకమంది అభ్యర్థించారు. చాలా క్రమశిక్షణ తో కార్యక్రమాన్ని దిగ్వి జయంగా నిర్వహించారని ముఖ్యంగా జ్యోతిర్లింగాల ప్రధాన అర్చకులందరిని ఒకసభ లో చూడడం తమ జీవితం ధన్యమైనదని, చివరిగా 146 నదులతో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రధాన అర్చకులు నిర్వహించిన అభిషేకం చూసి తన్మయత్వం చెందామని అనేకమంది బ్రాహ్మణోత్తములు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బిఎస్ వేదిక ను అభినందించారు.

ఈ అద్భుతమైన వేడుక జయప్రదం కావటానికి ముఖ్యమైన దాతలకు, పుష్పగిరి పీఠాధిపతి వారికి, పూజలో పాల్గొన్న సబ్యులకు, కుంకుమార్చన నిర్వహించిన మహిళలకు,జ్యోతిర్లింగాల ప్రధాన అర్చకులకు, అభిషేకం నిర్వహించిన వేదపండితులకు, నదీజలాలను సేకరించిన సబ్యులకు, బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధికార సభ్యులకు, మా వెన్నంటే నిలబడి మాకు ఎల్లప్పుడూ ప్రోత్సహించే మా సన్నిహితులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నసభ్యులకు, వేడుకలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ బ్రాహ్మణ సంక్షేమ వేదిక శిరస్సు వంచి నమస్కారం తెలియజేశారు.

జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): మన్యంలో జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలని ఆ పార్టీ ఉత్తరాంధ్ర యువజన ఇన్చార్జి ముక్క శ్రీనివాస్ అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుడు గాజుల శ్రీను బృందం తో కలిసి మండల కేంద్రంలోని మన్య ప్రాంత ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైకాపా ప్రభుత్వం అరాచకాలు, రౌడీయిజం సృష్టిస్తుందని ప్రజలు ఈ విషయాలపై గమనిస్తున్నారని, 2024 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు జనసైనికులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వైకాపా ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు. గ్రామ వాలంటీర్ల ద్వారా అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజాప్రతినిధులు తాము అందిస్తున్నామని ఏ విధంగా చెప్పుకోగలుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామ వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా అందిస్తున్నారే తప్ప, ప్రజా ప్రతినిధుల ద్వారా ఎక్కడా, ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి ఫలాలు కూడా ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా కృషి చేయాలన్నారు. జనసైనికులకు ఏ సమస్య తెలిపినా, పార్టీలో చర్చించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, బాధిత కుటుంబాలను ఆదుకునే బాధ్యత జనసైనికులు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు జనసైనికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అల్లూరి జిల్లా మన్యంలో జనసేన పార్టీ బలోపేతానికి జన సైనికులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి ధర్మకర్తల వంశస్థుడు సుర్ల వీరేంద్ర కుమార్, దూనబోయిన నాగు, తాటిపాకల హరి, తాటిపాకల రమేష్, శేఖర్, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

అపనిందలు మోపడమే ఎల్లో మీడియా పని

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): వైకాపా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న ఎల్లో మీడియాను ఎండగట్టి 2024 సార్వత్రిక ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని గొందిపాకలు సచివాలయం పరిధిలో జగనన్న మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు తాంబేల మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆ పంచాయతీ పరిధిలోని రాస పనస, తాటి బంధ, గొడుగు మామిడి, తోట మామిడి, తాడిపాలెం, రోలుగుంట, డప్పులగుంట, సమగిరి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయా గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, అవి పొందుతున్న లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 పైచిలుకు గడపలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే నిర్వహించారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల పనితీరుపై ఆరా తీశారు. ఈ క్రమంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. గతంలో టిడిపిలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అర్హత ప్రామాణికంగా కుల, మత, పార్టీలు కచ్చితంగా పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే అభివృద్ధి పనులు కూడా ప్రజలు కోరిన వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఎల్లో మీడియాలో లేనిపోని ఆరోపణలతో జగనన్న సర్కార్ పై బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటిసి పాంగురాజు బాలయ్య పడాల్, మండల అధ్యక్షులు మోరి రవి, ట్రైకర్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, వైకాపా సీనియర్ నాయకుడు పాంగి గణబాబు, ఎంపీటీసీ లు ధారలక్ష్మి, లోవరాజు,మండల కన్వీనర్ కురుసా తిరుపతి, నాయకులు రావుల నూకరాజు, బెన్నస్వామి, లోవరాజు, సెగ్గే పెంటయ్య, సుర్ల మల్లేశ్వరరావు,ఉల్లి వెంకటరావు, సీదరి సోమరాజు, కిల్లో సుబ్బారావు, పాంగి సురేష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 301, 388 పట్టాదారులకు పూర్తి హక్కులు పొందుటకు , పట్టాలో సవరణకు అవకాశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గతంలో జీవో నెంబర్ 301, 388 ద్వారా పట్టాలు పొందిన హక్కుదారులు కన్వేయన్స్ డీడ్ పొందుటకు మరియు పట్టాలలో ఎటువంటి తప్పిదాలు ఉన్న సవరణకు ప్రభుత్వం జీవో నెంబర్ 71 , 72 ద్వారా కల్పించిన అకాశాన్ని లబ్ధిదారులు వినియోగించు కోవాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గోపాలపట్నం సచివాలయం కార్యాలయంలో జీవో నెంబర్ 301, 388 ద్వారా పట్టాలు పొందిన లబ్ధిదారులు పట్టాలలో ఎటువంటి మార్పులు, తప్పిదాలు ఉన్న సవరణకు అదేవిధంగా పట్టాలు పొందిన వారు కన్వేన్షన్ డీడ్ పూర్తి హక్కులను పొందుటకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించే కరెక్షన్ మాడ్యూల్ అప్లికేషన్ ప్రారంభించారు. సచివాలయం ద్వారా ఈరోజు నుండి మే నెల 26వ తేదీ వరకు నెల రోజుల పాటు దరఖాస్తులు పొందవచ్చు అని అన్నారు. గతంలో పట్టాలు పొందినవారు అమ్ముకొనుటకు లేక చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అదేవిధంగా యు.ఎల్.సి భూములలో ఇల్లు కట్టుకున్న వారు గతంలో ఇచ్చిన జీవోలో ఫీజులు చాలా అధికంగా ఉన్నందున ఇప్పుడు స్లాబ్ సిస్టం ద్వారా కన్వేయన్స్ డీడ్ పొందుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. 0 నుండి150 గజాల వరకు డీ పట్ట కల్పించి పది సంవత్సరాల తర్వాత పూర్తి హక్కులు కల్పిస్తారని అన్నారు. 150 నుండి 300 చదరపు గజాల వరకు 15% కన్వేయన్స్ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయబడునని, అదేవిధంగా 300 నుండి 500 గజాల వరకు 30% మరియు 500 చదరపు గజాలకు పైబడి ఉన్న స్థలాల్లో 100% కన్వేయన్స్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఆసక్తి ఉన్న దరఖాస్తుదారులు దగ్గర్లో ఉన్న సచివాలయంలో అప్లికేషన్ పొందవచ్చు అని తెలిపారు . ఈ అవకాశం ఈ సంవత్సరం ఆఖరి వరకు అనగా 31.12.2023 వరకు ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు దారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

స్వర్గీయ అరుణమ్మకు ఘనే నివాళులార్పించిన వంశీరెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): మాజీ వర్తక సంఘ అధ్యక్షులు స్వర్గీయ తిప్పల చిన అప్పారావు సతీమణి తిప్పల అరుణమ్మ మరణించడం చాలా బాధాకరం అని తిప్పల వంశీరెడ్డి అన్నారు. పెదగంట్యాడ గ్రామం వెంకన్నపాలెం లోని వారి నివాసం వద్ద బుధవారం "పెద్దకర్మ"కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ వేత్తలు, వ్యాపార వేత్తలతో పాటు 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని అరుణమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులార్పించారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ అరుణమ్మ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె చేసిన సేవలు, ఆమె జ్ఞాపకాలు ఎప్పుడు మనలోనే ఉంటాయని అన్నారు. ఆమె పవిత్రమైన ఆత్మ శాంతించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి తిప్పల వంశీ రెడ్డి తో పాటు , పలువురు వైసీపీఆర్పీ పార్టీ నాయకులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతల పండుగలకు ఆహ్వానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 29 వ వార్డు అంగటి దిబ్బు మరియు రామజోగి పేట ప్రాంతంలో వేంచేసి వున్న శ్రీ శ్రీ శ్రీ పోలమ్మ, ముత్యాలమ్మ, నూకాలమ్మ అమ్మవార్ల 23వ జాతర మహోత్సవములు ఆహ్వాన పత్రికను విశాఖ దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌కి మరియు గౌరవ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్, పీఎంఆర్‌డీఏ చైర్మన్ అక్కరమాని విజయ నిర్మల వెంకట రావుకి, సీతంరాజు సుధాకర్‌కి, డిప్యూటీ మేయర్ శ్రీధర్ గాళ్ళి, మహారాణి పేట సీఐ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా అమ్మవారి పండుగ మహోత్సవానికి ఆహ్వానించారు.

విశాఖ జిల్లా టీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఈ సందర్భంగా పైన కలిసిన ప్రముఖులు మాట్లాడుతూ గ్రామ దేవతలు పండుగలు జరుపుకోవడం మనకి అనాదిగా వస్తున్న ఆచారాలు అని తప్పకుండా అమ్మవారి పండుగ మహోత్సవానికి విచ్చేసి తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.హరి, డి.జీవన్, డి.తేజ, జ.నరేష్, బి.మోహన్ రావు, చిన్నారావు, టి.రాజేష్, ఉమ శంకర్, ఎం. దిలీప్, పుచ్చు వాసు, సాయి కుమార్ డి.భరత్ సాయి, జె.వర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వసతి దీవెన క్రింద జిల్లాకు రూ.41.17 కోట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న వసతి దీవెన క్రింద రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలో 41.17కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. బుధవారం అనంతపురం జిల్లా, నార్పల లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా 2022-23 విద్యా సంవత్సరం సంబంధించి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రూ.41,17,45,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో తో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన క్రింద జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలర్ షిప్పు లభించాయని తెలిపారు. విశాఖపట్నం జిల్లాకు 43,938 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో 41.17 కోట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.

ఇందులో 4,238 మంది ఎస్.సి విద్యార్థులు వారి తల్లుల ఖాతాల్లో 3.95 కోట్ల రూపాయలు, 168 మంది ఎస్.టి విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 15.52లక్షలు, 38,109 మంది బి.సి విద్యార్థుల తల్లులు ఖాతాల్లో రూ.35.72 కోట్లు, 1,423 మంది మైనారిటీ విద్యార్థుల తల్లులు ఖాతాల్లో రూ.1.34 కోట్ల రూపాయలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు వసతి దీవెన కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయం లో ఉండే సంబంధిత అధికారులకు తెలియజేసినట్లు అయితే వారు పరిష్కరిస్తారన్నారు.

జిల్లా నుండి ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణ మూర్తి, జిల్లా బి. సి సంక్షేమాధికారి శ్రీదేవి, డిసిఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాత , రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ , యాత కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాత నూకరాజు , నాగవంశం సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ అప్పలకొండమ్మ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజానికి నడుం కట్టాలి

విజయనగరం: ప్రస్తుతం టెక్నాలజి పెరగడంతో యువత పెడదారి పట్టకుండా టెక్నాలజీలోని మంచిని స్వీకరించి చెడును తిరస్కరించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. ఏది మంచి, ఏది చెడు అని విశ్లేషించుకొని తమ కెరీర్ కు నష్టం కలగకుండా చూసుకుంటూ యువత ఆరోగ్యకరమైన సమాజానికి నడుం కట్టాలని పేర్కొన్నారు. కొండకరకాం వద్ద గల గిరిజన విశ్వవిద్యాలయం లో బుధవారం విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మర్సన్ వాసిరెడ్డి పద్మ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఇలాంటి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణలు వారి కెరీర్ లో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు కేవలం మార్కుల కోసమే చదవకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్ ను పెంపొందించు కోవాలి, కళాశాలల్లో కూడా తప్పనిసరిగా నైపుణ్య కోర్సు లు పెట్టే వాటిలో శిక్షణ ఇవ్వాలని న్నారు. స్థానిక పరిస్థితులను బట్టి ఏ కోర్సు కు డిమాండ్ ఉంటే ఆ కోర్సులలో శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులు వత్తిడిని తట్టుకునే శక్తిని పెంచుకోవాలని, సెల్ఫ్ మోటివేషన్ ను మించినది మరొకటి లేదని, వారి పరిస్థితులు, పరిమితులు తెలుసుకుని కెరీర్ ను తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. సోషల్ మీడియా వలన తమ కెరీర్ కు హాని కలిగించే పరిస్థితుల్ని గుర్తెరిగి మసలుకోవాలన్నారు. ఆడ పిల్లలు ఇలాంటి అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకప్పటి పరిస్థితులు లేవని ఆడ పిల్లల జీవితాల్లో అనేక మార్పులు సంభవించాయని, ప్రభుత్వం కూడా చదువు కోసం అనేక అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. బాల్య వివాహాలు, చదువు మానివేయడం అన్నిటికీ పేదరికమే కారణం అవుతోందని, ఈ పేదరికాన్ని జయించి అందరూ చదువుకునేలా ప్రభుత్వం విద్యనూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలను, పాఠశాలలను బలోపేతం చేస్తేనే పేదవారికి విద్యా అవకాశాలు లభిస్తాయని భావించి ప్రభుత్వం నాడు నేడు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. వైద్య రంగం లో కూడా ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ కాన్సెప్ట్ తో ప్రజల ముంగిటికే వైద్యాన్ని అందించడం జరుగుతోందన్నారు. గిరిజనుల కోసం ఒక ప్రత్యేక యూనివర్సిటీ ని నెలకొల్పడం గొప్పవిషయమని, భవిష్యత్తు లో అతి పెద్ద కాంపస్ గా వెలుగొంది అనేక మంది విద్యార్థులకు చక్కటి అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు.

మహిళా కమిషన్ సభ్యురాలు గిద్దం ఉమ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఈ వ్యవస్థను మార్చడం లో యువత కీలక పాత్ర వహించాలని అన్నారు. అదే విధంగా లింగ వివక్ష లేని సమాజానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

సభాధ్యక్షత వహించిన గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కట్టిమణి మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని సాధించడమే కర్తవ్యంగా భావించాలని అన్నారు. నూతన విద్యా విధానం లో కంపల్సరీ అప్రెంటిస్షిప్ అనే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనివలన ప్రతి విద్యార్థి కీ నైపుణ్యం వస్తుందని, తద్వారా ఉపాధి సులువుగా పొందగలరని అన్నారు. నేర్చుకోవడం అనేది నిత్య ప్రక్రియ అని ఎర్లింగ్ తర్వాత కూడా ఎలా ఖర్చు పెట్టాలనే విషయాన్ని లెర్నింగ్ ద్వారా నే తెలుసుకోగలరని చమత్కరించారు.

ఈ కార్యక్రమం లో లెండి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు తమ్మినేని, బయో టెక్ డిపార్టుమెంటు హెచ్ ఓ డి డా. శ్రీదేవి, డా. దివ్య , డా. వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ఎన్.వి.డి పాల్ తదితరులు కెపాసిటీ బిల్డింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన కలిగించారు.

సమావేశం అనంతరం ఛైర్మర్సన్ వాసిరెడ్డి పద్మ పాత్రికేయులతో మాట్లాడారు. లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలని, , మగ వారు మారాలని ఈ తరం ఆడ పిల్లలు కోరుకుంటున్నారని, సమాజం లో సగ భాగమైన ఆడవారిని హేళన చేస్తూ ,అవమానిస్తే ఆ సమాజం ఎలా ముందుకు నడుస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు మహిళ సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు లుగానే చూసాయని ఆడవారి గురించి ఆలోచన చేయని విజనరీ ఎందుకని ఎద్దేవా చేసారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మహిళలకు సమాన అవకాశాలను కల్పించారని, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. అంతే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి కారణమవుతున్నారని తెలిపారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, వారి జీవితాల్లో అనేక మార్పులు సంభవించాయని అన్నారు.

దివ్యాంగుల హక్కులను గౌరవించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దివ్యాంగులకు చట్టం కల్పించిన హక్కులను అందరూ గౌరవించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కలగజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి దివ్యాంగుల కమిటీ ఏర్పడిన తరువాత మొదటిసారిగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులను ఎల్లప్పుడూ సమానత్వంతో చూడాలని, ఎటువంటి వివక్ష చూప రాదని చెప్పారు. వారి గౌరవానికి భంగం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయాలు విద్యాసంస్థలలో లోనికి వెళ్లేందుకు ఏలుగా ర్యాంపు, లిఫ్టు సౌలభ్యం ఉండాలన్నారు. వయోజన విద్య, ఉపాధి కల్పించడంలో ఎటువంటి వివక్ష ఉండకూడదన్నారు. ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జిల్లాలో ఏవైనా ప్రత్యేకమైన సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కమిటీ సభ్యులను కోరారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా వికలాంగులకు వృత్తి శిక్షణ కల్పించాలన్నారు.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లను మంజూరు చేయడం, తమ హక్కులకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, దివ్యాంగులకు ప్రత్యేకించి ఒక వ్యక్తికి ఒక రేషన్ కార్డు మంజూరు చేయడం వంటి సదుపాయాలు కలగజేయాలని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ స్థాయిలో ఉన్న వాటిపై చర్యలు తీసుకుంటామని మిగిలినవి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో దివ్యాంగుల శాఖ ఏడి జగదీష్ ఏ ఎస్ పి విజయ భాస్కర్, వివిధ శాఖల జిల్లా అధికారులు డాక్టర్ హేమంత్ డాక్టర్ శ్రవణ్ కుమార్, నరోజనీ, ఉషారాణి, లక్ష్మీ పతి సత్యనారాయణ, టిఎస్ ఏ పట్నాయక్, డాక్టర్ ఏ ఉషాదేవి, డి.రజని, కే జవన్ రాయ్ ఏ వీరబాబు ఎస్ అర్జునరావు, వై లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వేసవి లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించటం, ఇంటి తలుపులు తెరిచి ఆదమరిచి నిద్రించడం జరుగుతోందన్నారు. దొంగలు అదునుగా తీసుకొని చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మిస్సింగ్ కేసులు, సాధారణ మరణాల కేసులు ఇతర నేరాలుగా పరిణామం చెందే అవకాశం ఉన్నందున దర్యాప్తు అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోక్సో కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి నిర్ణీత సమయంలో చార్జ్ షీట్ వేయాలన్నారు.గంజాయి కేసుల్లో ఉన్న నిందితులు పై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం ద్వారా పీ.డీ యాక్టు నమోదు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.అధికారులు సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, తగాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్క్రోచ్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారురోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్క్రోచ్మెంట్ కేసులు నమోదు తో పాటు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం మరియు రోడ్డు భద్రత నియమాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాత్రి పగలు గస్తీలలో అనుమానాస్పద వ్యక్తుల ను ఫేస్ పరికరం ద్వారా తనిఖీ చేస్తూ, సంబంధిత వ్యక్తికి నేరచరిత్ర తెలుసుకోవడం ద్వారా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.స్పందన ఫిర్యాదు దారుల సమస్యలు ప్రాముఖ్యతనిచ్చి, నిర్ణీత సమయంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.దత్తత గ్రామాల కానిస్టేబుల్స్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల గ్రామాల నుండి వచ్చేసమాచారంపై అధికారులు త్వరితగతిన స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్) శ్రీ పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ మళ్ల మహేశ్వరరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ కె.ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, అప్పలనాయుడు, సతీష్ ఎస్సైలు భీమరాజు, రఘువర్మ జిల్లా సిబలు , ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టీ డ్యాగ్ గృహాలను లబ్ధిదారులకు అందించలేని అసమర్థ ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు బహుళ అంతస్తులు భవనాలు కట్టి ఇవ్వాలని కొరియన్ టెక్నాలజీతో, టిడ్కో కంపెని ద్వారా, సత్యనారాయణపురం పంచాయితీ పరిధిలో 2520 గృహాలు చంద్రబాబు నాయుడు మంజూరు చేయించడం జరిగింది మంజూరైన గృహాలకు లబ్ధిదారులు దరఖాస్తులను జీవీఎంసీ అధికారులు పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేసి జీవీఎంసీ అధికారుల సమక్షంలో నెంబర్లతో సహా లబ్ధిదారులకు గృహాలు అందించడం జరిగింది ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము కట్టినటువంటి గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వలేని అసమర్థ చేతకాని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం! చంద్రన్న కట్టించిన గృహాలు పేదలకు అప్పగించలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం! అని జగదీష్ మండిపడ్డారు.

మంత్రి అమర్నాథ్‌కు చిత్తశుద్ధి ఉంటే తీపుపాలు ఘోర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 13వేల మంది రైతుల జీవితాలు ముడిపడిన తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని తెలుగుదేశం పార్టీ హయంలో నారా చంద్రబాబు నాయుడు 36కోట్ల రూపాయల నిధులతో తెరిపిస్తేమంత్రి గుడివాడ అమర్నాథ్ షుగర్ ఫ్యాక్టరీ ని ముసివేసాడని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గుడివాడ అమర్నాథ్ వెంటనే రాజినామా చేయాలని డిమాండ్ చేశారు.షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను మంత్రి గుడివాడ అమర్నాథ్ దోచుకుంటూన్నారు అని అన్నారు.తన ఛాలెంజ్ను తీసుకునే దమ్ముందా అని ప్రశ్నించారు.వైసిపి జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి నడిబొడ్డున ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులందరూ ఏకం అవ్వాలని షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను వైకాపా నాయకులు దోచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. వేలాది మంది రైతుల కన్నీళ్ళలో రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం కొట్టుకు పోతుందని అన్నారు.ఇప్పటికే షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను వైకాపా నాయకులు తమ పేర్ల మీద వేసుకుంటున్నారని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ భాగస్వామ్య రైతులదని, దీనిపై ప్రతి పైసా కూడా రైతులకే చెందుతాయని అన్నారు.

రంగసాయి నాటక గ్రంథాలయం వార్షికోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన ఏయూ వీసీ

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): రంగసాయి నాటక గ్రంథాలయం వార్షికోత్సవ గోడ పత్రికను ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉపకులపతి ఆచార్య పీ వి జి డి ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. తన చాంబర్ లో సోమవారం సాయంత్రం జరిగిన గోడపత్రిక ఆవిష్కరణలో రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి, సీనియర్ జర్నలిస్ట్ ఎన్. నాగేశ్వరావు, గ్రంథ పాలకులు జమ్మా చిన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశంలోనే తొలి నాటక గ్రంథాలయం విశాఖ నగరంలో ఉండడం గర్వకారణం అన్నారు ఈ గ్రంథాలయాన్ని నాటిక అభిమాని నాటక పోషకులు బాదంగీర్ సాయి నిర్వహించడం సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. 11 ఏళ్ళలో 10 వేలకు పైగా నాటక పుస్తకాలు సేకరించడం కాస్థారణ విషయం కాదని ఆయన కొనియాడారు. టిఎస్ఆర్ కాంప్లెక్స్ లో గల రంగసాయి నాటక గ్రంథాలయంలో 26వ తేదీ ఉదయం 10 గంటలకు వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు బాదంగీర్ సాయి తెలిపారు. 11వ వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖ నాటక రచయితలు కొరిటాల ప్రభాకరరావు, పి.టి. మాధవ్, దండు నాగేశ్వరరావు, విశ్వనాథ గణపతి రావు, రావి నాగేశ్వరరావును సత్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. వేడుకల్లో భాగంగా గుర్రజాడ కన్యాశుల్కం లఘు నాటిక, అలులేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం హాస్య ప్రహసనం ఉంటాయని సాయి వివరించారు.

చేనేత సహకార సంఘలకు బకాయిలు చెల్లింపులు పూర్తి

శ్రీకాకుళం: చేనేత సహకార సంఘలకు బకాయిలు చెల్లింపులు పూర్తి, నేత కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోంది అని ఆప్కో చైర్మన్ శ్రీ గంజి చిరంజీవి అని అన్నారు. ఆప్కో చైర్మన్ శ్రీ గంజి చిరంజీవి, ఆప్కో డైరెక్టర్ ఎ.వై. సుబ్బారాయుడు రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగముగా బుధవారం శ్రీకాకుళం పర్యటించారు పర్యటనలో ముందుగా ప్రజా బంధు ప్రగాఢ కోటయ్య విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల చేనేత మరియు జౌళి శాఖ, మండల వాణిజ్య అధికారులతో సభ నిర్వహించారు.

సభలో చేనేత కార్మికుల సమస్యపై ఆరాతీశారు. అంతర మాట్లాడుతూ చేనేత సహకార సంఘలకు బకాయిలు చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి చేనేత పెట్టుబడులు, సామాగ్రి అందజేయడమే కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తుందన్నారు.

అంతే కాకుండా 2018 వ సంవత్సరము నుండి శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలోని ప్రాథమిక చేనేత సహకార సంఘములలో పనిచేస్తూ మరణించిన (98) మంది చేనేత కార్మికుల వారసులకు ఒక్కొక్కరికి రూ.12,500/- చొప్పున ఆప్కో ఎక్స్ గ్రే షియా చెక్కులు పంపిణీ చేశారు. ఈ ఆప్కో ఎక్స్ గ్రేషియా పథకము 2023 ఏప్రిల్ నుండి ప్రభుత్వము రూ.25,000/- కు పెంపుదల చేసినట్లు పేర్కొన్నారు.

సంఘములలో ఉత్పత్తి అయిన బట్టల నిల్వలను ఆప్కో ద్వారా కొనుగోలు చేయుటకు, చేనేత సహకార సంఘముల వారికి రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని, సంఘముల వారికి నిరంతరమూ ఆప్కో వారి ద్వారా నూలు పంపిణీ చేసేందుకు మరియు డ్రాయింగ్ వార్పైన్ పెంపుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం పథకము ప్రాథమిక చేనేత సహకార సంఘములలో గల వర్క్ షెడ్ లలో పనిచేస్తున్న చేనేత కార్మికులకు కూడా వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఐ. ధర్మారావు, ఆప్కో డివిజనల్ వాణిజ్యాధికారి సోమేశ్వరరావు, చేనేత, జౌళి శాఖ డి.ఓ శేఖర్, లీలాకుమార్ ముఖర్జీ, వివిధ సహకార ఉత్పత్తి విక్రయ సంఘాల అధ్యక్షులు, మేనేజర్లు, సేల్స్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

మన సామెతల్లో ఆయుర్వేదం!

"తల్లిని చేసినవాడే కాయమూ పిప్పళ్ళు తెస్తాడు" అని. కాయము అంటే బాలింతకు పాలు ఎక్కువగా రావటానికి మూలికలతో తయారు చేసే లేహ్యం, పిప్పలి త్రిదోషాలను పోగొడుతుంది !

"పేరులేని వ్యాధికి పెన్నేరు గడ్డ !

ఏ రోగమో ఎందుకొచ్చిందో తెలియకపోతే అశ్వగంధ పెద్ద మందు !"

త్రిదోషరూప తిప్పతీగ అని సామెత !

"ఉత్తరేణు ఉత్తమం, మధ్యమం మారేడు, కనీసం కందిపుల్ల" ఇవి పళ్ళు తొముకోవడానికనన్నమాట..

"వాస్తే వాయిలాకు పాస్తే పాయలాకు"

అప్పుడే పుట్టిన శిశువుకు దొండాకు పసరు పోసేవారు లోపలి కల్మషాలు పోతాయని సామెత ఏమంటే "కొడితే చిన్నప్పుడు తాగిన దొండాకు పసరు కక్కుతావు "

పుండుమీదకు ఉమ్మెత్త, నీరుల్లి నూరి నూనెలో వెచ్చజేసి గాయాలపై కట్టేవారట. సామెత "పుండుమీదకు నూనెలేదంటే గారెలొండే పెండ్లామా అన్నట్లు"..

."ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు "

వెల్లుల్లి చాలా రోగాలు నయం చేస్తుంది. అది క్షయరోగాన్ని కూడా హరించే శక్తి కలది. సామెత ఇలా . "ఆకపడి వెల్లుల్లి తిన్న రోగము అట్లానే ఉన్నది "

కరక్కాయ పువ్వు , పిండె, పండు చాలా ఉపయోగకరమైనవి. శ్వాస, కాస, ఉదర, క్రిమి, గుల్మ, హృద్రోగం , గ్రహణి, కామెల, పాండు ఇన్ని రోగాలను హరిస్తుంది.. అందుకే "మున్నూట ఇరవై రోగాలకు మూడు గుప్పెళ్ళ కరక్కాయ పొడి " అని సామెత

ఆయుర్వేదం మితంగా తినమని చెపుతుంది. సామెత ఇదుగో.. "పిడికెడు తిన్నమ్మ పీటకోడు లాగ ఉండే చాటెడు తిన్నమ్మ చక్కపేడులాగుంది "

"ఒక పూట తింటే యోగి
రెండు పూటలా తింటే భోగి
మూడు పూటలా తింటే రోగి "

అలానే శిశువు పాలు వాంతి చేసుకోవడం ఆరోగ్యలక్షణమని చెప్పే సామెత "కక్కిన బిడ్డ దక్కుతుంది " అని..

ఇలా ఎన్నో సామెతలు ఒక్కొక్కటీ కనుమరుగవుతున్నాయి !

పిల్లలు మాతృభాషనే నేర్చనప్పుడు సామెత ఎలా వస్తుంది ? సామెత తెలియనప్పుడు సంస్కృతి ఎలా తెలుస్తుంది ? అందుకే మాతృ భాషను చంపితే సంస్కృతి చస్తుంది! జాతి జీవనాడి నశిస్తుంది!

అర్హత ఉంటే చాలు..ప్రభుత్వ పథకం అందాల్సిందే : అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కులం చూడం.. మతం చూడం.. పార్టీ చూడం.. అంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనసా.. వాచా.. పదే పదే చెబుతున్నారు. అయితే అవి వట్టి మాటలు కాపు అన్నది క్షేత్రస్థాయిలోకి వెళ్లి చూస్తే తెలుస్తుంది. అక్కడ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలై కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం తమ పార్టీ వారికి పథకాలన్నీ కట్ట పెట్టుకున్న వైనం చూసాం.. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తోంది. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు జగనన్న పథకాలతో తిరిగి కోరుకున్నాయి.. గడచగడచకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్ళినప్పుడు లబ్ధిదారులు కళ్ళలో ఆనందమే ఇందుకు నిదర్శనం. అనకాపల్లి మండలం కుంచంగి గ్రామంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అమర్నాథ్ వెంట నడిచారు. ఇంటింటికి వెళ్లి అక్కడ ఉన్న కుటుంబ సభ్యులను పలకరించి వారికి అందిన లబ్ధి పత్రాలను ఇచ్చినప్పుడు వృద్ధులు, మహిళలు మంత్రి అమర్నాథ్ కు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారి చల్లని దీవెనలు అందజేస్తున్నారు. పెన్షన్ సక్రమంగా అందుతోందా?.. ఎంత డబ్బు వస్తోంది?.. ఈ పెన్షన్ ఎవరిస్తున్నారు?.. అని మంత్రి అమర్నాథ్ అవ్వ.. తాతలను అడుగుతూ వారికి తమ ప్రభుత్వం అండగా ఉండన్న ధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు సాగారు.

కుంచంగి గ్రామంలో పర్యటించినప్పుడు స్థానికులు రోడ్లు, కాలువలు, మంచినీటి సమస్యలను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన సంబంధిత అధికారులను పిలిపించి రెండు, మూడు రోజుల్లో కుళాయిలు ఏర్పాటు చేయాలని, నీటి సరఫరా జరగని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని అందించాలని ఆదేశించారు. అలాగే నడిపల్లి వీధిలో రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. దీనిని పది లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టాలని మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ల పథకం కింద స్థలాలు మంజూరైన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహకారం అందించి, వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ గ్రామంలో డ్రైనేజ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, అర్హత ఉండి ఇంకా పథకాలు అందలేని వారు ఎవరైనా ఉంటే సాంకేతిక అడ్డంకులు తొలగించి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని ఆయన సూచించారు. భూ సర్వేలో ఒకటి, రెండు కుటుంబాలకు తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఒక వికలాంగుడు తనకు మూడు చక్రాల వాహనం కావాలని కోరగా వీలైనంత త్వరగా అందజేస్తానని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళుగా చూస్తున్న జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో ఎంతో వెలుగులు నింపారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో కుల, మత, పార్టీ రహితంగా పథకాలు అందిస్తున్నాం కాబట్టే ప్రజలు తమను ఆదరిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి మరో ఒక అడుగు ముందుకు వేసి ఇంతకు మించిన పథకాలను అమలు చేస్తారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తపాల శాఖ ఏజెంట్ల నుండి పోస్ట్ ల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలి

విజయనగరం: తపాల శాఖ ఏజెంట్ల ద్వారా పోస్టల్ రికరింగు డిపాజిట్లను ఏప్రిల్, 2023 నుండి నిలువుదల చేయదంపట్ల పోస్టల్ ఆర్.డి. డిపాజిట్ ఖాతాదారులు చిప్పాడ ప్రభుదాస్, దామెర సత్యనారాయణరావు తదితరులు తీవ్ర నిరసన, ఆందోళన వ్యక్తం చేసారు. తపాల శాఖ ఏజెంట్ల నుండి పోస్ట్ ల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల క్రితం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దానిని తపాల శాఖలో జమ చేయుచున్నారని, కొనసాగించాలని కోరారు. పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థ వలన ఆర్.డి. ఖాతాదారులు ఆలస్యం లేకుండా క్రమం తప్పకుండా ప్రతి మాసం ఆర్.డి.లు చెల్లిస్తున్నారన్నారు. తపాల శాఖ ఏప్రిల్, 2023 మాసం నుండి ఏజెంట్ల నుండి పోస్టల్ ఆర్.డి.లు సేకరణ నిలుపుదల చేయడం మిక్కిలి శోచనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు పొదుపును పొత్సాహిస్తూ పోస్టల్ ఆర్.డి. ఏజెంట్లు ఖాతాదారుల నుండి ప్రతి మాసం ఆర్.డి.లు సేకరించి ఆర్.డి.ల సేకరణ నిలుపుదల వలన ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పాడటమే కాకుండా ఆలస్య రుసుం క్రింద వడ్డీ కూడా చెల్లించవలసిన పరిస్థితి వస్తుందన్నారు. విజయనగరం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్లు సంఘం సభ్యులు పోస్టల్ ఆర్.డి.లు ఏజెంట్ల ద్వారా తపాల శాఖ సేకరణకు అనుమతి కొరుతూ జిల్లా కలక్టరు, విజయనగరంను కలసి వినతి పత్రం కూడా సమర్పించారన్నారు. తపాల శాఖ ఏజెంట్ల ద్వారా ఆర్.డి.ల సేకరణపై తక్షణమే సరియైన నిర్ణయం ప్రకటించాలని ప్రకటనలో కోరారు.

శ్రీవారి దర్శనానికి ఐఆర్ సీటీసీ స్పెషల్ ప్యాకేజ్

ఏడుకొండలపై కొలువైన శ్రీనివాసుడిని దర్శించుకోవడం ఒక్కోసారి ఎంతో దుర్లభంగా మారుతుంది. అయితే తిరుమల భక్తులకు ఐఆర్ సీటీసీ శుభవార్త చెప్పింది. తక్కువ ఖర్చుతో స్వామిని దర్శించుకునేందుకు ప్రత్యేక ప్యాకేజిని అందుబాటులోకి తెచ్చింది. రెండు రాత్రులు, మూడు పగళ్లు ఉండే ఈ టూర్ ధర రూ.4వేల లోపే ఉన్నట్లు సంస్థ పేర్కొంది. గోవిందం పేరుతో హైదరాబాద్ నుంచి తిరుపతికి ఈ ప్యాకేజి అందుబాటులో ఉంటుంది.

ఈ ప్యాకేజి ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. శ్రీవారి ప్రత్యేక దర్శనంతోపాటు తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కూడా దర్శించవచ్చు. లింగంపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఈ టూర్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 5.25 గంటలకు లింగంపల్లిలో 12734 నెంబరు నారాయణాద్రి సూపర్ ఫాస్ట్ లో ప్రయాణం ప్రారంభమవుతుంది. తర్వాతరోజు ఉదయం 6.00 గంటలకు తిరుపతి చేరుకుంటారు. తిరుపతిలో హోటల్ వసతి ఉంటుంది.

కాలకృత్యాలు తీర్చుకొని స్నానాలయ్యాక శ్రీవారి దర్శనానికి తీసుకువెళతారు. ఉదయం 9.00 గంటలకు శ్రీవారిని ప్రత్యేక దర్శనం ఉంటుంది. అనంతరం తిరుపతికి తిరుగు ప్రయాణమవుతారు. మధ్యాహ్నం భోజనం ముగిసిన తర్వాత తిరుచానూరు పద్మావతి అమ్మవారి దర్శనానికి తీసుకువెళతారు. అలివేలు మంగమ్మను దర్శించుకున్న తర్వాత తిరుపతి రైల్వేస్టేషన్ కు చేరుకుంటారు. సాయంత్రం 6.25 గంటలకు 12733 నారాయణాద్రి సూపర్ ఫాస్ట్ ఎక్కాలి. మూడోరోజు ఉదయం 7.00 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది.

ప్యాకేజీలో అందించే సౌకర్యాలు తిరుపతిలో హోటల్ వసతి, టిఫిన్, ఏసీ వాహనంలో ప్రయాణం, శ్రీవారి ప్రత్యేక దర్శనం, బీమా సౌకర్యం

టికెట్ ధరలు.. స్టాండర్డ్ ప్యాకేజ (స్లీపర్ క్లాస్ ప్రయాణం): సింగిల్ షేరింగ్ ధర రూ.4,950. డబుల్, ట్రిపుల్ షేరింగ్ ధర రూ.3,800 కంఫర్ట్ ప్యాకేజ (థర్డ్ ఏసీ ప్రయాణం): సింగిల్ షేరింగ్ ధర రూ.6,790. డబుల్, ట్రిపుల్ షేరింగ్ ధర రూ.5,660.

ఘనంగా చాపల వీరభద్రరావుకి నివాళులు

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో దివంగత నేత బలభద్రపురం మాజి సర్పంచ్ చాపల వీరభద్రరావు 2వ వర్ధంతి సందర్భంగా బలభద్రపురం పంచాయతీ లో వీరభద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2013-2018 వరకు బలభద్రపురం గ్రామ సర్పంచ్ గా మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి వీరభద్రరావు అని తూర్పుగోదావరి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి అన్నారు.

అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని బలభద్రపురం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తిత్వం అని మంచి మిత్రుడు ను సహచరుడు ను కోల్పోయాం అని తెలిపారు.రెండు నిమిషాలు మౌనం పాటించారు. కుమారులు రాజ్ కిరణ్, సతీష్ మరియు అత్మ కమిటీ మాజి చైర్మన్ మల్లిడీ అబ్బాయి రెడ్డి గారు, దత్తుడు సుబ్బారెడ్డి గారు, నేదూరి చిన్న, దోకుబుర్ర సుబ్బారావు, దోకుబుర్ర రాజుకుమార్, చాపల పురుషోత్తం,చాపల బాబ్జీ, చిన గంగిరెడ్డి,అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

ఏయూ ఏర్పడింది ఇలా...!!!
(నేడు 97వ వ్యవస్థాపక దినోత్సవం)

మహోన్నత చరిత్రకు ఆలవాలమైన భారతావని, ప్రాచీన కాలం నుంచే విద్యా ప్రాభవంతో విలసిల్లింది. నలంద, తక్షశిల, వారణాశి, కాంచి మొదలగు విద్యాలయాలతో విశ్వ విపణిలో తనకంటూ ఒక ఖ్యాతిని గాంచింది. ఇక ఆధునిక భారతదేశం విషయానికి వస్తే దేశంలో తొలుత 1857లో కలకత్తా, బొంబాయి, మద్రాసుల్లో విశ్వవిద్యాలయాలు నెలకొల్పబడ్డాయి. ఆ తర్వాత పాతికేళ్లకు పంజాబ్ విశ్వవిద్యాలయం, అక్కడికి అయిదేళ్లకు అలహాబాద్ వర్సిటీ ఏర్పడ్డాయి.

ఈ క్రమంలో 1904లో ఇండియన్ యూనివర్సిటీ చట్టం ఏర్పాటయింది. 1917 జనవరి ఆరున జరిగిన కలకత్తా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మాట్లాడుతూ అప్పటి చాన్సలర్ లార్డ్ - భారత్లో కొత్తగా "యూనివర్సిటీ కమిషన్" ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇది భారత ఉన్నత విద్యారంగంలో నూతన మలుపు అని చెప్పవచ్చు. కలకత్తా వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం.ఇ. శాడ్లర్ నేతృత్వంలో ఎనిమిది మందితో కూడిన కమిషన్ ఏర్పాటయింది. 17 నెలల పాటు దేశవ్యాప్తంగా పర్యటించి పలువురి అభిప్రాయాలు తెలుసుకున్న ఈ కమిషన్ తన నివేదికను 1919 మార్చి 18న ప్రభుత్వానికి అందజేసింది. అత్యంత కీలకమైన, ప్రభావితమైన ఈ నివేదికలో అలీఘర్, లక్నో, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో నూతనంగా విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. దీని ప్రభావం దక్షిణ భారతదేశంపై కూడా పడింది. మద్రాస్ యూనివర్సిటీ పరిధిని విభజించి మరిన్ని కొత్త యూనివర్సిటీల ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.

తెలుగు వారికి యూనివర్సిటీ ఏర్పాటుకు మొదలైన కసరత్తు : ఇలా విశ్వవిద్యాలయాల ఏర్పాటు జరుగుతుండగానే భాషా ప్రాతిపదికన తెలుగు వారికి విశ్వవిద్యాలయం ఉండాలన్న నినాదం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఊపందుకుంది. అప్పటికే 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం, ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలని తీర్మానించాయి. అయితే 'ఈ ప్రతిపాదనను తొలుత మద్రాస్ ప్రభుత్వం త్రోసి పుచ్చింది. మరోవైపు విజయనగరం మహారాజు ఆనంద గజపతి రాజు, విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే విజయనగరంలో కావలసిన స్థలం ఇస్తామని ప్రతిపాదించారు. ఇదే సమయంలో 1917 ఫిబ్రవరి 7వ తేదీన మద్రాస్ శాసన సభలో ఒక తీర్మానాన్ని చేస్తూ, ఆంధ్రా జిల్లాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం అవశ్యకతను సభ్యుడు బి. వెంకటపతిరాజు ప్రతిపాదించారు. తమిళ జిల్లాలకు ప్రత్యేక వర్సిటీ కావాలని తమిళ సభ్యుడు వి.కె. రామానుజాచారి తీర్మానం పెట్టారు. దీంతో తెలుగు, తమిళ జిల్లాలకు వేర్వేరుగా యూనివర్సిటీలు ఏర్పాటుకు మద్రాస్ సర్కార్ ముందుకు వచ్చి 1920 అక్టోబర్లో మద్రాస్ యూనివర్సిటీ సెనేట్, భాషా ప్రాతిపదికన విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఒక ఏడాది తర్వాత దీనిపై సమగ్ర అధ్యయనానికి ఎల్.ఎ. గోవిందరాఘవ అయ్యర్ అధ్యక్షతన 20 మందితో ఒక కమిటీని మద్రాస్ ప్రావిన్షియల్ గవర్నమెంట్ ఏర్పాటు చేసింది. తెలుగు జిల్లాలకు కొత్తగా యూనివర్సిటీ ఏర్పాటు అవశ్యకతను బలపరుస్తూ ఈ కమిటీ నివేదికను సమర్పించింది. ఈ సమయంలో, విశాఖపట్నంకు చెందిన ఎ. సూర్యనారాయణరావు ప్రత్యేకాంధ్ర విశ్వవిద్యాలయం తక్షణమే స్థాపించాలని శాసనమండలిలో తీర్మానం చేయగా 1921 సెప్టెంబరు 2న దీనికి మండలి ఆమోదం తెలిపింది. మరోవైపు కలకత్తా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన శాడ్లర్ కమిషన్ కూడా మద్రాస్ యూనివర్సిటీ పరిధిలో తెలుగు వారికి కొత్త యూనివర్సిటీకి పచ్చజెండా ఊపింది.

ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయమై మొదలైన చర్చ:

అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సర్ అన్నెపు పరశు రామ్ పాత్రో 1922 నవంబర్ 22న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. వీరిని ఉద్దేశించి నాటి చాన్సలర్, గవర్నర్ లార్డ్ ఎలింగ్ డన్ ప్రసంగిస్తూ 1923-24 విద్యాసంవత్సరం నుంచి వాల్తేరు కేంద్రంగా నూతన విశ్వవిద్యాలయం మొదలు కానుందని ప్రకటించారు. అయితే దీనిపై మెజారిటీ సభ్యులు సానుకూలత వ్యక్తం చేయకపోవడంతో మళ్లీ అదే ఏడాది డిసెంబర్ 16న మరో సమావేశాన్ని విద్యాశాఖ మంత్రి సర్ పాత్రో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ యూనివర్సిటీ ఏర్పాటు స్థలంపై తుదినిర్ణయం జరగలేదు. తమ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు పట్టుబట్టారు. వైజాగ్ పటం (నాడు ఇలా పిలిచేవారు), విజయనగరం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, బల్లారి, కాకినాడ, అనంతపురం, మందపల్లిలో ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంత సభ్యులు ప్రతిపాదించారు. అనంతపురంలో ఏర్పాటుకు మద్రాస్ వర్సిటీ సెనేట్ ఆమోదం తెలిపింది. దానికి శాసనమండలి సెలక్టు కమిటీ కూడా అంగీకరించింది. అయితే నాటి ముఖ్యమంత్రి డా? సుబ్బరామన్ కొత్త యూనివర్సిటీ ఏర్పాటుకు రాజమండ్రి అనుకూలం అంటూ కొత్త చర్చకు తెర లేపారు. అయితే ఎ.ఎస్. కృష్ణారావు పంతులు దీన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు లేదా బెజవాడలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. రావుబహదూర్ సి.వి.ఎస్. నరసింహరాజు మాత్రం వైజాగ్ పటమే సరైన ప్రదేశమని ప్రతిపాదించారు. సభలో జరిగిన చర్చలో సభ్యులు సి.ఆర్.రెడ్డి, వి. రామస్వామి ముదిలర్, సత్యమూర్తి, టి.ఎం. నరసింహాచార్యులు, కె.వి.రెడ్డినాయుడు, ఎ.వి. భానోజీరావు, పానగల్ రాజు, జె.వి. సలాధన, పి.సి. యతిరాజుల నాయుడు, కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిఆర్ రెడ్డి అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉన్న బెజవాడను ప్రతిపాదించగా 37 మంది దీనికి మద్దతు పలకగా 30 మంది వ్యతిరేకించారు. 10మంది మాత్రం తటస్థంగా ఉండిపోయారు. దీంతో కొత్త యూనివర్సిటీ ఏర్పాటుకు బెజవాడ సుగమం అయింది. చిత్తూరుకు చెందిన బి. మునిస్వామినాయుడు తమ ప్రాంతాన్ని కొత్త వర్సిటీ పరిధి నుంచి మినహాయింపు కోరారు.

ఏ పేరు పెడదాం?

స్థలం ఖరారు అయిన తర్వాత కొత్త యూనివర్సిటీకి ఏపేరు పెడదాం అన్న విషయమై చర్చలు, వాదోపవాదాలు మొదలయ్యాయి. తెలుగు వారి కోసం ఏర్పాటు చేస్తున్నాం కాపున తెలుగు విశ్వవిద్యాలయం అని నామకరణం చేయాలని కె.వి.రెడ్డినాయుడు అనే సభ్యుడు ప్రతిపాదించారు. ఈ చర్చలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త సి.ఆర్. రెడ్డి మాట్లాడుతూ "మహాభారతంలోనూ, తెలుగు మాట్లాడే ప్రజలున్న ప్రాంతాన్ని 'ఆంధ్ర' అని పేర్కొన్నారంటూ" కొత్త వర్సిటీను ఆంధ్ర విశ్వవిద్యాలయం అని పిలిస్తేనే బాగుంటుందని సూచించారు. తర్వాత జరిగిన ఓటింగ్లో కె.వి.రెడ్డి ప్రతిపాదన రెండు ఓట్ల తేడాతో వీగిపోవడంతో "ఆంధ్ర విశ్వవిద్యాలయం" పేరు ఖరారయింది.

ఆంధ్రా యూనివర్సిటీ ఏర్పాటుకు స్థలం, పేరు ఖాయం కావడంతో బిల్లుపై నాటి ప్రభుత్వం దృష్టి సారించింది. నాటి శాసనసభ, శాసనమండలిలోని 32 మంది సభ్యులతో కూడిన సంయుక్త కమిటీ ముందు ఈ బిల్లు ముందుగా ప్రవేశపెట్టారు. ఈ కమిటీకి నాటి ఉన్నత విద్యాశాఖమంత్రి, విద్యావంతుడయిన సర్ అన్నెపు పరశురామ్ పాత్రో ఛైర్మన్ గా వ్యవహరించారు. 1925 అక్టోబర్ 2వ తేదీ నుంచి అయిదు రోజుల పాటు ఈ బిల్లును పరిశీలించి తుది బిల్లుకు ఈ కమిటీ ఆమోదం తెలిపింది.

బిల్లును ప్రవేశపెట్టి శ్రీకాకుళం వాసి :

ఈ బిల్లును ప్రవేశపెట్టిన సర్ అన్నెపు పరశు రామ్ పాత్రో శ్రీకాకుళం వాసి. ఈయన పూర్వీకులది బరంపురం. శ్రీకాకుళం - గంజాం ప్రాంతాల పరిధిలోని బెక్కలి నుంచి జస్టిస్ పార్టీ సభ్యునిగా ఈయన ప్రాతినిధ్యం వహించారు. 1925 నవంబర్ అయిదున ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. దీని వెనుకు ఆయన కృషి ఎంతో దాగి ఉంది.

1925 నవంబర్ ఆరో తేదీన ఒంటిగంటన్నరకు బిల్లుకు చట్టబద్ధత అయిందంటూ అధికారిక ప్రకటన వెలువడింది. 1925 డిసెంబర్ 15న ఇది గవర్నర్ ముందుకు, 1926 జనవరి 12 తేదీన గవర్నర్ జనరల్ లార్డ్ గోర్బేవ్ ముందుకు వెళ్లగా 1926 జనవరి 26న ఆంధ్రా యూనివర్సిటీ గెజెట్ ప్రచురణ అయి అన్ని లాంఛనాలు పూర్తయ్యాయి. ఈ విధంగా భాషాపరమైన విశ్వవిద్యాలయంగా భారతదేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రథమంగా ఖ్యాతి గాంచింది. బెజవాడ కేంద్రంగా 1926 ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు జరిగింది. తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం 1930 సెప్టెంబర్ 5వ తేదీన ఏయూ, విశాఖపట్నం (వాల్తేరు)కు తరలివచ్చింది.

బ్రేక్‌ఫాస్ట్ మానేసి పండ్లే తింటున్నారా?



ఉదయం పూట అల్పాహారం చేయడం, చేయకపోవడంపై భిన్నమైన వాదనలు వినిపిస్తుంటాయి. కొందరు ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్ చేయాలని అంటారు. మరికొందరేమో బరువు తగ్గడానికి అల్పాహారం మానేయాలని చెబుతుంటారు.

కొందరు ఉదయం అల్పాహారానికి బదులు ఆరోగ్యకరమైనవే కదా అని పండ్లు తినేస్తుంటారు. బ్రేక్‌ఫాస్ట్‌కు బదులు రకరకాల పండ్లు తినేస్తుంటారు. అయితే ఇలా అల్పాహారానికి బదులు పండ్లు తినడం వల్ల లాభాలు, నష్టాలూ రెండూ ఉన్నాయి.

అల్పాహారానికి బదులు పండ్లు తినడం వల్ల ప్రయోజనాలు:

పుష్కలమైన పోషకాలు: పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే పండ్లు తినడం ద్వారా ఈ పోషకాలు శరీరానికి అందుతాయి.

హైడ్రేషన్: పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. పండ్లు తినడం వల్ల శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవచ్చు. పండ్లలోని పోషకాలు జీర్ణక్రియకు తోడ్పడతాయి.

తక్కువ కేలరీలు: పండ్లలో కేలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన బరువునను మెయింటైన్ చేయడానికి పండ్లు గొప్ప ఎంపిక.

అల్పాహారం తినకపోవడం వల్ల నష్టాలు: తక్కువ శక్తి: అల్పాహారం తినకపోవడం వల్ల కార్బోహైడ్రేట్లు శరీరానికి అందవు. శరీరానికి శక్తిని ఇవ్వడంలో పిటి పాత్ర కీలకం.

ఆకలి పెరుగుతుంది: అల్పాహారం తినకపోవడం వల్ల రోజంతా ఆకలి వేస్తుంది. దీని వల్ల పగటిపూట ఎక్కువ తినడం, బరువు పెరగడం జరుగుతుంది.

పోషకాహార లోపం: అల్పాహారం మానేయడం వల్ల పోషకాల లోపం ఏర్పడుతుంది. పండ్లు మాత్రమే ఆహారంగా తీసుకుంటే, పండ్లలో పోషకాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అవి సమతుల్య ఆహారంలా అన్ని పోషకాలను అందించలేవు.

బ్లడ్ షుగర్ లెవల్స్ పడిపోతాయి: సరైన అల్పాహారంలో పిండి పదార్థాలు, ప్రోటీన్లు, ఫైబర్, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ అన్నీ ఉంటాయి. రాత్రి దాదాపు 7-9 గంటల ఉపవాసాన్ని బ్రేక్ చేస్తుంది. నిద్రలేచిన తర్వాత చేసే మొదటి భోజనం వల్ల రోజంతా యాక్టివ్ గా ఉండొచ్చు. ఉదయం పూట అల్పాహారం మానేసి పండ్లు మాత్రమే తింటే, రక్తంలో చక్కెర స్థాయిలు స్వల్పంగా తగ్గుతాయి. ఎందుకంటే శరీరానికి పిండి పదార్థాల నుండి వచ్చే గ్లూకోజ్ రాదు కాబట్టి.

బరువు పెరగడానికి దారితీస్తుంది: ఉదయంపూట అల్పాహారం తినడం మానేసి కేవలం పండ్లు మాత్రమే తినడం వల్ల బరువు పెరిగే అవకాశాలు పెరుగుతాయి. ఉదయం పూట పండ్లు మాత్రమే తినడం వల్ల రోజంతా ఆకలిగా అనిపిస్తుంది. దీని వల్ల పగటి పూట లేదా రాత్రి పూట ఎక్కువగా తినేస్తుంటారు.

మలబద్ధకం రావొచ్చు: పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అయితే అల్పాహారాన్ని వదిలేసి కేవలం పండ్లు మాత్రమే తినడం వల్ల మలబద్ధకం రావొచ్చు. కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు కడుపులో పెద్ద మొత్తంలో ఏర్పడటానికి దారితీస్తాయి. దీని వల్ల మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

గుడ్లు మరియు పాలు కలిపి తీసుకోవడం సురక్షితమేనా

మీరు కూడా పాలు మరియు గుడ్లు తీసుకుంటారా? దేహం కండర ద్రవ్యరాశిని పెంచడానికి రెండింటినీ కలపాలా? ఈ రెండింటినీ కలిపితే ఏమవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? గుడ్లు, పచ్చిగా లేదా, ఉడకబెట్టిన, వేయించిన మరియు సగం ఉడికించిన వాటిని తినడానికి అనేక రకాల మార్గాలు ఉన్నాయి. గుడ్లలో కోలిన్, అల్బుమిన్ మరియు ప్రోటీన్లు ఉంటాయి, ఇవి శరీరానికి అవసరమైన మరియు ప్రయోజనకరమైనవి.

అదే సమయంలో, పాలు కూడా ప్రోటీన్ యొక్క ప్రధాన మూలం. చాలా మంది పాలను కాచి తీసుకుంటారు మరియు కొంత మంది పచ్చిగా తాగుతారు. మరోవైపు, పచ్చి గుడ్లు మరియు పచ్చి పాలు రెండూ అధిక మొత్తంలో ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి, వీటిని శరీరం తగినంతగా నిర్వహించదు. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది మరియు కొవ్వు పేరుకుపోవడాన్ని పెంచుతుంది.

పాలు, గుడ్లు కలిపి తీసుకోవచ్చా? రెండు రకాల ప్రోటీన్లను ఒకేసారి తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది మరియు ఉబ్బరం, అసౌకర్యం, కడుపు నొప్పి మరియు విరేచనాలు కూడా వస్తాయి. అయితే, వంట మరియు బేకింగ్‌లో, గుడ్లు మరియు పాలు తరచుగా కలుపుతారు.

గుడ్లు మరియు పాలు ఒకేసారి తినడం మంచిదా? బాడీబిల్డర్లు కండరాలను అభివృద్ధి చేయడానికి మరియు వారి శరీరంలో ప్రోటీన్ స్థాయిలను మెరుగుపరచడానికి పాలలో నాలుగు నుండి ఐదు పచ్చి గుడ్లను తీసుకుంటారు, అయితే ఈ ఆహారం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు, ఎందుకంటే గుడ్లలో కొలెస్ట్రాల్ పుష్కలంగా ఉంటుంది మరియు గుండె సంబంధిత దుష్ప్రభావాలు ఉంటాయి.

పాలలో గుడ్లు తినడం చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉందిబీ ఇది కండరాల బలానికి ప్రయోజనకరమని కొందరు వాదించగా, మరికొందరు అరుదైన పరిస్థితులో అజీర్ణం మరియు చర్మ వ్యాధులను కూడా ప్రేరేపిస్తుందని వాదించారు.

ఉడికించిన కోడిగుడ్డను పాలతో కలిపి తింటే ఆరోగ్య ప్రయోజనాలు? గుడ్లు మరియు పాలు ఒకే విధమైన పోషక విలువలను కలిగి ఉంటాయి, వాటిని ఆరోగ్యకరమైన కాంబినేషన్ గా చేస్తాయి. గుడ్లు మరియు పాలు కలిపి తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి:

గుడ్లలో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి మరియు చాలా ప్రయోజనకరమైన కొవ్వులు ఉంటాయి. మరోవైపు, పాలలో కాల్షియం మరియు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి, ఈ రెండూ శరీర ఆరోగ్యానికి ముఖ్యమైనవి. గుడ్లు మరియు పాలలో ప్రోటీన్, ఉప్పు, ఫోలేట్, సెలీనియం మరియు కాల్షియం పుష్కలంగా ఉంటాయి. మీరు ఈ అల్పాహారం కాంబోలో మీ రోజును ప్రారంభించినప్పుడు మీకు పోషకాహారం లభిస్తుంది. ఈ హై-ప్రోటీన్ కాంబో కండరాల పెరుగుదలకు అనువైన కలయిక.

గుడ్లు మరియు పాలు రోజూ తీసుకోవచ్చా? మీరు గుడ్లు మరియు పాలు రెండింటినీ రోజూ తీసుకోవచ్చు, ఎందుకంటే అవి ఆరోగ్యకరమైన కలయిక, అయితే గుడ్లను బాగా ఉడికించాలి లేదా పాలను కూడా తక్కువ మంట మీద బాగా ఉడికించాలి. పచ్చి గుడ్లను పాలతో కలిపి తీసుకోవడం వల్ల మీ శరీరంలో హానికరమైన కొలెస్ట్రాల్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది మీ శరీరంలో ఫుడ్ పాయిజనింగ్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు మరియు బయోటిన్ లోపం వంటి ఇతర సమస్యలను కూడా కలిగిస్తుంది.

బ్యాక్టీరియా వ్యాప్తి చెందే ప్రమాదం గుడ్డు బాగా ఉడకకపోతే పాలతో కలిపి తినకూడదు. నిజానికి పచ్చి గుడ్లలో సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పచ్చి గుడ్డును పాలతో తీసుకుంటే, అది శరీరం అంతటా వ్యాపించే ప్రమాదాన్ని పెంచుతుంది.

అలెర్జీ బాధితుడు గుడ్డులో ఉండే అధిక ప్రోటీన్లకు కొందరికి అలర్జీ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పాలతో గుడ్డు తీసుకుంటే, అది మీ ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తుంది. గుడ్లకు ఎలర్జీ ఉన్నవారు పాలు, గుడ్లు కలిపి తీసుకుంటే వాంతులు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరంలో వాపు వంటి సమస్యలు తలెత్తుతాయి.

గర్భిణీ స్త్రీ గర్భిణీ స్త్రీలు పచ్చి గుడ్లు మరియు పాలు వినియోగానికి కూడా దూరంగా ఉండాలి. మీరు ఈ రకమైన ఆహారం తీసుకోవాలి.

పచ్చి గుడ్డు మరియు పాలు తీసుకోవడం మీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ మీరు ఏదైనా నిర్దిష్ట పరిస్థితిలో పోరాడుతున్నట్లయితే, ఈ రకమైన ఆహారాన్ని కలిపి తీసుకోవడం మానుకోండి. డాక్టర్ సలహా లేకుండా పచ్చి గుడ్లు మరియు పాలు తీసుకోవద్దు.

నీటిలో ఇవి కలుపుకుని తాగండి

మన శరీరంలో దాదాపు 60 శాతం నీటితో నిర్మితమై ఉంటుంది.. అందుకే నీరు మన శరీరానికి చాలా ముఖ్యం.. నీటిలో ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అదేసమయంలో, అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షించడానికి కూడా నీరు పనిచేస్తుంది. అయితే, ప్రస్తుతం ఎండలు వేడెక్కుతున్నాయి. ఈ వేసవి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు పుష్కలంగా నీరు తాగాలి. లేకపోతే.. మీ శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. దీంతో పలు అనారోగ్య సమస్యలు సైతం మొదలవుతాయి. వేసవిలో డీహైడ్రేషన్ సమస్య రాకూడదంటే కొన్ని పదార్థాలను నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు.

ఈ పదార్థాలను నీటిలో కలిపి తాగాలి..

కీర దోసకాయ-పుదీనా: కీరదోసకాయ, పుదీనాను నీళ్లలో కలుపుకుని తాగవచ్చు. ఇందుకోసం ఓ బాటిల్ లో నీళ్లు నింపి అందులో కొన్ని దోసకాయ ముక్కలు, కొన్ని పుదీనా ఆకులు వేసి వదిలేయండి. ఇలా రోజూ ఈ నీటిని తీసుకోవడం ద్వారా మీ శరీరం హైడ్రేట్ గా ఉంటుంది. ఇంకా నీటి కొరత తొలగిపోతుంది.

నిమ్మకాయ: వేసవిలో నిమ్మకాయను ఉపయోగించడం చాలా మేలు చేస్తుంది. ఉప్పుకు బదులు నిమ్మరసాన్ని నీళ్లలో కలిపి తాగితే ఆరోగ్యానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయి. దీని కోసం, మీరు నిమ్మరసాన్ని నీటిలో కలుపుకుని తీసుకోవచ్చు. దీన్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

సొంపు గింజలు: మీరు ఒక చెంచా సొంపు గింజలను ఒక జగ్ నీటిలో వేసి బాగా మరిగించి చల్లారనివ్వాలి. ఇది హీట్ స్ట్రోక్, కడుపులో గ్యాస్ ఏర్పడే సమస్య నుంచి మిమ్మల్ని కాపాడుతుంది.

చియా సీడ్స్: మీరు చియా గింజలను నీటిలో కలిపి తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య దూరమై.. శీరరం హైడ్రేట్ గా అవుతుంది. ఇది శరీరంలోని ప్రోటీన్ లోపాన్ని కూడా తొలగిస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో హైడ్రేషన్ సమస్య ఉండదు.

జుట్టు ఎక్కువగా రాలుతుందా?

జుట్టు రాలడం నేటి ప్రజల ప్రధాన సమస్య. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ జుట్టు రాలడం, చుండ్రు, బట్టతల, నెరిసిన జుట్టు వంటి అనేక జుట్టు సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి రకరకాల కారణాలున్నాయి.మీరు తినే ఆహారం మీ శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని మీకు తెలుసా?

అవును, కొన్ని ఆహారాలు మీ జుట్టు పెరగడానికి సహాయపడతాయి. అలాగే, జుట్టు పెరుగుదలకు విటమిన్ బి చాలా అవసరం. జుట్టు రాలడాన్ని నివారించడానికి విటమిన్ బిని అన్ని రకాలుగా మీ ఆహారంలో చేర్చుకోవాలి.

విటమిన్లు మీ జుట్టును పొడవుగా, బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఈ వ్యాసంలో జుట్టు పెరుగుదలకు ఉత్తమమైన విటమిన్ల గురించి తెలుసుకోండి.

బి-2 లేదా రిబోఫ్లావిన్ అధికంగా ఉండే ఆహారాలు విటమిన్ బి2 యొక్క మూలాలలో పుట్టగొడుగులు, ఆస్పరాగస్, తృణధాన్యాలు మరియు ఆకు కూరలు ఉన్నాయి. ఈ ఆహారాలు మీ శరీర ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా బలమైన జుట్టు మరియు జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడతాయి.

విటమిన్ బి3 లేదా నియాసిన్ అధికంగా ఉండే ఆహారాలు విటమిన్ బి3 లేదా నియాసిన్ గొడ్డు మాంసం కాలేయం, చేపలు, బీట్‌రూట్, వేరుశెనగ, గొడ్డు మాంసం మరియు పొద్దుతిరుగుడు విత్తనాలలో కనిపిస్తుంది. జుట్టు రాలకుండా ఉండాలంటే ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం.

విటమిన్ బి5 లేదా పాంతోతేనిక్ యాసిడ్ అధికంగా ఉండే ఆహారాలు ఇది గుడ్డు సొనలు, మొక్కజొన్న, కాలే, చిక్కుళ్ళు, కాలీఫ్లవర్, బ్రోకలీ, చికెన్, సాల్మన్ మరియు ధాన్యాలలో కనిపిస్తుంది. జుట్టు నెరసిపోకుండా మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి విటమిన్ బి5 అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. జుట్టు పెరుగుదలకు ఇది ఉత్తమమైన విటమిన్లలో ఒకటి.

విటమిన్ బి6 లేదా పిరిడాక్సిన్ అధికంగా ఉండే ఆహారం ఈ విటమిన్ అరటి పండు, ఆస్పరాగస్, పచ్చి బఠానీలు, బెల్ పెప్పర్స్, కాల్చిన బంగాళదుంపలు, వేరుశెనగలు, పొద్దుతిరుగుడు గింజలు మరియు అవకాడోలలో లభిస్తుంది. ఆరోగ్యకరమైన మరియు బలమైన జుట్టు కోసం ఈ ఆహారాలు తీసుకోవడం మంచిది.

విటమిన్ బి7 లేదా బయోటిన్ అధికంగా ఉండే ఆహారాలు బలమైన జుట్టు పొందడానికి బయోటిన్ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. ఇది ఉల్లిపాయలు, బాదం, గింజలు, ఈస్ట్, అరటిపండ్లు మరియు సాల్మొన్‌లలో లభిస్తుంది. జుట్టు దెబ్బతినకుండా మరియు చివర్లు చిట్లకుండా ఉండాలంటే ఈ ఆహారాలను తినండి.

ఇనోసిటాల్ లేదా విటమిన్ బి8 అధికంగా ఉండే ఆహారాలు ఇది నారింజ, నిమ్మకాయలు, స్ట్రాబెర్రీలు, పైనాపిల్స్ మరియు టమోటాలు వంటి సిట్రస్ పండ్లలో కనిపిస్తుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోండి. వేగంగా జుట్టు పెరుగుదలకు ఇది ఉత్తమ విటమిన్లలో ఒకటి.

విటమిన్ బి12 అధికంగా ఉండే ఆహారాలు విటమిన్ బి12 యొక్క మూలాలలో చేపలు, పాల్మి, కాలేయం, గుడ్లు, పాలు, పెరుగు మరియు చీజ్ ఉన్నాయి. బలహీనమైన జుట్టును బలోపేతం చేయడానికి మరియు జుట్టు రాలడాన్ని నివారించడానికి ఈ ఆహారాలను తినడం చాలా ముఖ్యం.

విటమిన్ బి9 లేదా ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉండే ఆహారాలు ఈ విటమిన్ యొక్క మూలాలలో ఆస్పరాగస్, బఠానీలు, ఆకుపచ్చ కూరగాయలు, బీట్‌రూట్ మరియు కాయధాన్యాలు ఉన్నాయి. జుట్టు పెరుగుదల మరియు ఆరోగ్యకరమైన జుట్టు కోసం ఈ విటమిన్ బి9 రిచ్ ఫుడ్స్ తీసుకోండి. జుట్టు రాలడాన్ని అరికట్టడానికి ఇది ఉత్తమమైన విటమిన్లలో ఒకటి.

డియాబెటిస్ పేషెంట్లు కాఫీ తాగడం మంచిదేనా..?

మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, తద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం , పానీయాలకు సంబంధించి అనేక ఆంక్షలను ఎదుర్కోవడానికి కారణం ఇదే. చాలామంది తమ రోజును కాఫీతో ప్రారంభిస్తారు. శరీరాన్ని చురుకుదనం , శక్తితో నింపడానికి కెఫీన్ తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు కాఫీ తీసుకోవచ్చా? మాకు వివరంగా తెలియజేయండి.

కాఫీ వల్ల డయాబెటిస్ పేషెంట్లకు కలిగే ప్రయోజనాలు: కాఫీ మధుమేహ రోగుల శరీరంపై సానుకూల , ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. కాఫీ తాగడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో సహాయపడతాయి. కానీ కాఫీ పరిమిత పరిమాణంలో తీసుకోవాలి.

కాఫీ వల్ల డయాబెటిస్ పేషెంట్లకు కలిగే ప్రయోజనాలు: కాఫీ మధుమేహ రోగుల శరీరంపై సానుకూల , ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. కాఫీ తాగడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో సహాయపడతాయి. కానీ కాఫీ పరిమిత పరిమాణంలో తీసుకోవాలి.

మీలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

ప్రపంచ మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. ఈ క్యాన్సర్ ఒక కణంగా శరీరంలో ఏర్పడి.. ఆ తర్వాత దేహమంత శరవేగంతో వ్యాప్తి చెందుతుంది. ఈ క్రమంలోనే ప్రాణాంతక వ్యాధిగా కూడా మారుతుంది. క్యాన్సర్‌లో ఎన్నో రకాలు ఉన్నాయి. వాటిలో లంగ్ క్యాన్సర్ లేదా ఊపిరితిత్తుల క్యాన్సర్ కూడా ప్రధానమైనది. ధూమపానం, మద్యపానం లేదా జీవనశైలి మార్పులు కారణంగా వ్యాపించే ఈ క్యాన్సర్ అత్యంత ప్రమాదకరం. దీన్ని తొలి దశలోనే నియంత్రించకపోతే ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ క్యాన్సర్‌కి కొన్ని రకాల లక్షణాలు ఉన్నాయని, అవి సంకేతాలుగా మన శరీరంలో కనిపిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. వాటిని గుర్తించిన వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకుంటే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు.

లంగ్ క్యాన్సర్ ప్రారంభ దశ లక్షణాలు, సంకేతాలు:

బరువు తగ్గడం: ఏ క్యాన్సర్ వచ్చినా వ్యాధిగ్రస్తులలో సర్వసాధారణంగా కనిపించే లక్షణం బరువు తగ్గడం. శరీరంలో క్యాన్సర్ కణాలు వేగవంతంగా వ్యాపించడం వల్ల ఉన్నపాటుగా బరువు తగ్గుతారు. ఇలా సడెన్‌గా బరువు తగ్గితే తప్పనిసరిగా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి పుల్ బాడీ చెకప్ చేయించుకోవడం మంచిది. ఒకవేళ క్యాన్సర్ అని తేలితే ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చు.

శ్వాస సమస్యలు: లంగ్ క్యాన్సర్ సోకిన వారిలో ప్రారంభదశ నుంచే శ్వాస తీసుకోవడం కష్టతరంగా ఉంటుంది. అయితే కొందరిలో ఇతర కారణాల వల్ల కూడా ఈ సమస్య కనిపించే అవకాశం ఉన్నప్పటికీ.. ఎడతెరపి లేకుండా ఇదే ఇబ్బంది ఉంటే మాత్రం తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. సమస్య ఏదైనా అదిలోనే తుంచేయడం మంచిది.

నొప్పులు: లంగ్ క్యాన్సర్ బారిన పడినవారిలో సాధారణంగా కనిపించే మరో లక్షణం భుజాలు, ఛాతి, వెన్నెముక భాగాల్లో నొప్పి. అయితే ఈ నొప్పులు కూడా కొన్ని సందర్భాల్లో సహజంగా కనిపించినా దీర్ఘకాలికంగా ఉంటే మాత్రం అనుమానించి వైద్యుడిని సంప్రదించాలి.

విపరీతమైన దగ్గు: ఎడతెరపి లేని విపరీతమైన దగ్గు కనుక మిమ్మల్ని దీర్ఘకాలంగా వేధిస్తున్నట్లయితే మీరు దాన్ని లంగ్ క్యాన్సర్ లక్షణంగానే అనుమానించాలి. అంతేకాక వెనువెంటనే వైద్యుడిని సంప్రదించి చెకప్ చేయించుకోవాలి.

గొంతు మార్పు: ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకినవారిలో గొంతు మార్పు కూడా ప్రారంభ లక్షణమే. మీరు మాట్లాడే సమయంలో మీ గొంతు మారినట్లు కనుక మీకు అనిపిస్తే అనతికాలంలోనే వైద్యుడిని సంప్రదించండి.

కన్నుల పండువగా సీతారామకళ్యాణం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాములకు కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం దేవాలయం అర్చకులు బాణక్య, శ్రీ హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎన్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

అన్ లైన్ రిజర్వేషన్ లో అన్నవరం వసతి గదులు

(కాకినాడ, అన్నవరం, ఈఎన్ఎస్): ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీశ్రీశ్రీ వీరవేంకట సత్యన్నారాయణ స్వామివారి దేవస్థానం వసతి సౌకర్యాల రిజర్వేషన్ ఆన్ లైన్ చేశారు. ఈ మేరకు ఈఓ చంద్రశేఖర్ ఆజాద్ మీడియాకి ఒక ప్రకటన జారీచేశారు. ప్రస్తుతం వివిధ కాటేజీలలో అందుబాటులో ఉన్న వసతి, గదులు 50% కోటాను ఆన్ లైన్ లో ఈనెల 26 నుంచే అందుబాటులో ఉంచారు(దీని నుంచి ఎస్ఆర్బీ, ఎస్సీఎం మినహాయించారు). ఇప్పటివరకూ అన్నవరం దేవస్థానంలో కాటేజీల బుకింగ్ ఒక ప్రహసనంలా ఉండేది. కొత్తగా దేవదాయశాఖలో కమిషనర్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎస్.సత్యన్నారాయణ బాధ్యతలు తీసుకున్న తరువాత భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే అన్నవరంలోని గదుల రిజర్వేషన్ ఆన్ లైన్ చేశారు. ఇక నుంచి భక్తులు %ఎఎఖజోవఎజాశ్రీవంఖజా.వ్జశిజ.ఱఱ% ద్వారా 50% వసతిని నేరుగా రిజర్వేషన్ ఆన్ లైన్ లో చేసేకోవచ్చు. ద్వారా దళారీ వ్యవస్థకు చాలా వరకూ అడ్డకట్ట వేసినట్టు కూడా అయ్యింది.

జీవామృతంతో పంటకు మేలు

విజయనగరం: విజయనగరం జిల్లా, బొందపల్లి పంచాయతీ లో ఉన్న రైతులకు ఒడిస్సా రాష్ట్రం లోని వర్లాకిమిడి కి చెందిన సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చరల్ బీఎస్సీ విద్యార్థులు జీవామృతం వాడడం వలన పంటలకు ఎంతో మేలు కలుగుతుందని అవగాహన కల్పించారు, జీవామృతం పంటకు ఎంతో సహకరిస్తుందని వివరించారు. పంటలో వ్యాధులు, వాటి నివారణ, అధిక దిగుబడులకు తీసుకునే చర్యలను విద్యార్థులు వివరించారు.

అనకాపల్లి జార్జ్ క్లబ్ లో ఈనెల 27 నుంచి 30 వరకు టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జార్జ్ క్లబ్ ఆవరణలో జార్జ్ క్లబ్, అనకాపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ సంయుక్తంగా టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్ (పురుషులు 45ం) ఈ నెల 27 నుండి 30 వరకు నిర్వహిస్తున్న ట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాశీ మాస్టర్,మళ్ళ చంద్రశేఖర్, అనకాపల్లి టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె.యస్. గాంధీ టోర్నమెంట్ కార్యదర్శి దాడి ఈశ్వరరావు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు తూర్పు, పక్షమ గోదావరి జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు ఈ టోర్నమెంట్ లో విజేతలైన విన్నర్స్ కు. 15000 రూపాయలు, రన్నర్స్ కు 10,000 రూపాయలు సెమీ ఫైనల్ లో ప్రతి ఒక్కరికి .2500 నగదు బహుమతులు గా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ టెన్నిస్ టోర్నమెంట్ ప్రతిరోజు ఉదయం , సాయంత్రం (క్లడ్ లైట్ వెలుగులో) నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు డాక్టర్ గాంధీ, గంటి రవికుమార్(9440357499) లను సంప్రదించాలని వారు కోరారు.

అల్లూరి శత వర్ధంతిని మే 7వ తేదీ నిర్వహించడానికి గోడప్రతిని విడుదల చేసిన ఏయూ వీసీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వకళాపరిషత్,తెలుగు విభాగం మరియు సమైక్యభారతి సంయుక్త ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి ని మే 7 తేదీన ఆదివారం సాయింత్రం 5 గంటలకు ఆర్కే బీచ్ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఎదురు స్వాతంత్ర్య సమరయోధుల మైదానం నందు నిర్వహిచే కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతి ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమం లో స్టీల్ అథారటీ ఆఫ్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్ శ్రీ యస్ కాశి విశ్వనాథరాజు,తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు ,సమక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పి కన్నయ్య ,ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా బూసి వెంకటస్వామి పాల్గొన్నారు.

అనంతరం ఆంధ్రవిశ్వకళాపరిషత్ ,తెలుగు విభాగం సమావేశమందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా బూసి వెంకటస్వామి,సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ కన్నయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ విప్లవజ్యోతి,మన్యం వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,బ్రిటిష్ దాస్య శృంఖలాలను తెంచి మన్యం ప్రజలకేగాక యావత్ భారతావనికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ప్రసాదించాలని కలలుగని తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అటువంటి మహనీయుడిని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆతనిని పట్టిచ్చిన వారికి పదివేల రూపాయిలు ఇస్తామని ఆశచూపినా ప్రజలు లెక్కచేయలేదని ఆయన ఒకవ్యక్తిగా గాక శక్తి సమూహంగా ప్రజలను చైతన్యవంతంచేసి సామాజిక స్థితిగతులను మార్చటానికి ప్రయత్నించారని తెలియజేసారు.అటువంటి గొప్ప వ్యక్తి కి ఆంధ్ర జాతి రుణపడి ఉందన్నారు.వారిని స్మరించుకోవడం అంటే మనలను మనం స్మరించుకోవటమేనన్నారు. వారి శత వర్ధంతి ని చేయటం తమ జన్మ సుకృతం గా భావిస్తున్నామన్నారు, అల్లూరి వారికి నివాళులు అర్పిస్తూ ఆయన శత వర్ధంతి సందర్భంగా మే 7 తేదీన గాంధీ పార్క్ శ్రీ విష్ణు అపార్ట్ మెంట్ జంక్షన్ దసపల్లా హిల్స్ వద్ద ఉదయం పది గంటలకు ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా స్టీల్ అథారటీ ఆఫ్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్ శ్రీ యస్ కాశి విశ్వనాథరాజు హాజరవుతున్నారన్నారు .అదే రోజు సాయింత్రం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఎదురు ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల మైదానం లో బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లుతెలిపారు .ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా విజయనగరం సెంచూరియన్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.యస్.యన్. రాజు, ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, విశిష్ట అతిథులుగా ఆంధ్రవిశ్వ కళాపరిషత్,తెలుగు విభాగం శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు,డా? రాయల సుబ్బారావు, ఆచార్య జి. యోహాన్ బాబు,గురజాడ అప్పారావు గారి ముని మనవడు డా? యం. విజయగోపాల్, ఆచార్య యం.వి.ఆర్. రాజు, ఆచార్య సి. మంజులత, విజయనిర్మాణ సంస్థ చైర్మన్,డా? యస్. విజయ కుమార్ తదితరులు పాల్గొంటారని తెలియజేసారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా పెండ్యాల లావణ్య ,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి) తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టం మేరకు పరిహారం అందజేయడంలోనూ సత్వర న్యాయం జరిగేలా చూడటంలోనూ జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో కలెక్టర్ డా. కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ వంగా గీత, శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, డీఆర్వో కె.శ్రీధరెడ్డి, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, సమన్వయ శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం పంపిణీ, భూమి లేని ఎస్సీ, ఎస్టీ పేదలకు భూ పంపిణీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. తొలుత గత డిసెంబర్‌లో నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలపై కార్యాచరణను సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ కాకినాడ జిల్లా తొలి కలెక్టర్ డా. కృతికా శుక్లా.. సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి కృషిచేస్తున్నారని.. సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కాకినాడలో రూ. 100 కోట్లతో చేపట్టిన ఈఎన్ఇ అనుపత్రి పనులు 80 శాతం మేర పూర్తయ్యాయని.. త్వరలోనే ఇది ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా చూస్తాందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, భద్రత విషయంలో డీపీఎంసీకి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపీ వంగా గీత అన్నారు.

బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా: కలెక్టర్

సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలు లక్ష్యంగా జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సభ్యులు వివిధ

శాఖల దృష్టికి తీసుకొచ్చే అంశాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా జాప్యం లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఇటీవల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆధ్వర్యంలో అప్రైసెమెంట్ కమిటీ సమావేశం జరిగిందని.. ఇందులో తీసుకున్న నిర్ణయం మేరకు 1,396 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు త్వరలోనే 1,500 ఎకరాల భూమిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రూ. 3.60 కోట్లతో ఏడు సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. కత్తిపూడి బాలుర హాస్టల్, శంఖవరం బాలుర హాస్టల్, తుని బాలికల హాస్టల్ కొత్త భవనాలకు రూ. 60 లక్షల చొప్పున జిల్లా ఖనిజ ఫౌండేషన్ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ కింద రూ. 60 లక్షలతో జగన్నాయకపూర్ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా బాలాజీచెరువు సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర హాస్టల్ పనులకు రూ. కోటి ఎంపీ, ఎమ్మెల్యే నిధులు మంజూరైనట్లు వివరించారు. హాస్టళ్లలోని పిల్లలకు విద్య, వైద్యం పరంగా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత పరీక్షలు నిర్వహించి.. అవసరమైన మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. యూపీహెచ్‌సీల ద్వారా ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాలకు భరోసా కల్పించేలా చట్టం పరిధిలో త్వరితగతిన పరిహారం అందజేస్తున్నామని.. 2020 నుంచి ఇప్పటి వరకు బాధితులకు దాదాపు రూ. 3.17 కోట్ల మేర పరిహారం అందించామని తెలిపారు. ఇటీవలి శృంగవృక్షం ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి చట్టం ప్రకారం అందాల్సిన సహాయాన్ని అందించినట్లు వెల్లడించారు. గ్రామాల్లో దాడుల ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని.. ఇలాంటి ఘటనలు జరక్కుండా పీస్ కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు జరిగేలా చర్యలు తీసుకుంటామని.. అట్రాసిటీస్ చట్టంపై అవగాహన పెంపొందించనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

త్వరితగతిన విచారణ: ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

కాకినాడ ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 2013 నుంచి ఇప్పటి వరకు చూస్తే ప్రస్తుతం 39 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్ (యూఐ)లో ఉన్నాయని వివరించారు. కేసుల విచారణ త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించేలా క్షేత్రస్థాయి పోలీస్ యంత్రాంగానికి మార్గనిర్దేశనం చేసినట్లు వెల్లడించారు. శృంగవృక్షం ఘటనలో 11 మందిని అరెస్టు చేశామని.. ప్రస్తుతం ఈ కేసును సీబీ-సీఐడీ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వివరించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

కీలక అంశాలపై సభ్యుల చర్చ

సమావేశంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దోకుబుర్ర భద్రం, డా. మోకా పవన్ కుమార్, బండి పేరిలింగేశ్వరరావు, గంగవంశం త్రినాథ్‌దేవ్, పిల్లి జ్యోతి హాజరయ్యారు. యుద్ధప్రాతిపదికన కేసుల విచారణ, వివిధ కేసుల్లో పురోగతి, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రతలపై పందుల పెంపకందారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు, అన్నమ్మ గాట్ చెరువు పనులు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో డీపీఎంసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. సమావేశంలో పెద్దాపురం ఆర్‌డీవో, కాకినాడ ఇన్‌ఛార్జ్ ఆర్‌డీవో జె.సీతారామారావు, ఎస్పీ, ఎస్టీ సెల్ డీఎస్పీ అప్పారావు, డీఎల్‌డీవోలు పి.నారాయణమూర్తి, కేఎస్ఎన్‌వీ ప్రసాద్, గృహ నిర్మాణ పీడీ బి.సుధాకర్‌పట్నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఎస్.విజయకుమార్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరామణి, మెప్మా పీడీ బి.ప్రియవద, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.హేమలతాదేవి, సీపీఎల్ పి.శ్రీనాథ్, డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్ తదితరులు హాజరయ్యారు.

ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు డస్ట్ అలవెన్స్ పెంచాలి!

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ లో కాంట్రాక్ట్ కార్మికులకు డస్ట్ అలవాన్స్ పెంచుతూ వెంటనే అగ్రిమెంట్ చేయాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఎన్టిపిసి సింహాద్రి మెయిన్ గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనౌట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టిపిసి లో డస్ట్ అలవాన్స్ సమస్య సంవత్సరాలు కాలం పెండింగ్లో పెట్టడం దుర్మార్గం వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ టెస్టు పేరుతో వేధింపులు గురి చేయడం డ్యూటీ నుండి నిలిపివేయడం అన్యాయమన్నారు.

కార్మికులకు ఇచ్చే ఐడి కార్డుల్లో ఎన్టిపిసి లోగో తొలగించడం కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం చులకనగా చూడడం దుర్మార్గం అన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీలో ఉన్న అన్ని యూనియన్లతో యాజమాన్యం సమావేశం ఏర్పాటు చేసి డెస్ట్ అలవెన్స్ సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి పి నాయుడు, ఉపాధ్యక్షులు పి గోవిందరాజు, వి అప్పారావు, బి కన్నా నాయుడు ,ఎం లోవరాజు, కే. సన్నీ బాబు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప అవకాశం

మీ ఖాళీ సమయంని డబ్బుగా మార్చుకునే అవకాశం

మీకు ఫ్రీగా ఉండే సమయంలో రోజుకు 2 గంటలు కేటాయించండి...
నెలకు ₹ 10,000/- లనుండి
₹ 1,00,000/- వరకు సంపాదించుకోవచ్చు

ముఖ్యంగా
ఉద్యోగులు
నిరుద్యోగులు
గృహిణులు

డబ్బు సంపాదించాలని కోరిక
ఉన్నవారు ఎవరైనాసరే...
జీవితకాలం సంపాదించుకోవచ్చు...

కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును

REAL BUILD GROUP
CALL | WHATSAPP
8317686451

ఆఫీస్ అడ్రస్ : అచ్యుతాపురం రైల్వే గేట్ దగ్గర, అజ్జరపు హౌస్సు అపార్ట్ మెంట్ ఎదురుగా, నరసన్న నగర్, కాకినాడ.

సీతమ్మధార రైతుబజార్ అభివృద్ధి చేయండి

జి-20 సదస్సుతో విశాఖపీఠులు అందాలు సంతరించుకున్న వేళ విశాఖపట్నం నడిబొడ్డున సీతమ్మధార ప్రాంతంలో ఉన్న రైతు బజార్ మాత్రం ఇబ్బందికరంగా ఉంది. నగరంలో ఉన్న ప్రముఖ రైతు బజార్లలో ఒకటి అయిన ఈ రైతుబజార్ చుట్టుపక్కల ప్రాంతాలు ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే రైతు బజార్లలో ఒకటి ఇది నగరంలో ప్రముఖమైనది. అయితే రోజురోజుకీ పెరుగుతున్న వినియోగదారుల వాళ్ళ ఈ రైతుబజార్ చుట్టుపక్కల కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. అందులో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్య దాన్ని అధిగమించడానికి మార్కెటింగ్ శాఖ వారికి కొన్ని ప్రతిపాదనలు ప్రతిపాదించబడ్డాయి.

ఇప్పుడు సీతమ్మధార రైతుబజార్ దగ్గర ఉన్న ప్రధాన సమస్య ట్రాఫిక్. చుట్టుపక్కల ప్రాంతాలు ప్రజలు ఇక్కడ ఎక్కువగా మార్కెటింగ్ చేయడం వల్ల సాధారణ రోజుల్లో కూడా ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ రైతుబజార్ ప్రాంతం మీదుగా వాహన రాకపోకలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రస్తుతం పక్కన ఉన్న ఆంధ్రాబ్యాంక్ దగ్గర నుండి రైతుబజార్ దగ్గర రోడ్డు విస్తరింపజేయుచున్నారు. బహుళ అంతస్తుల భవనాలు ఎక్కువ ఆవడం వలన మరియు ట్రాఫిక్ కూడా పెరగడం వల్ల ఉయదం 6 గం. నుండి రోడ్డు బిజీగా ఉంటున్నాయి. పక్కనే ఉన్న ఆక్సిజన్ టవర్స్‌లో కూడా సుమారు 640 కుటుంబాలు ఉండడం వల్ల వారి కార్లు తిరగడం వల్ల మరియు హాకెర్స్, కుండలు అమ్మే వారు, పండ్లు అమ్మేవారు ఎక్కువగా ఉండడం వల్ల రోడ్డు చిన్నది అయిపోయింది. ప్రస్తుతం సీతమ్మధార రైతుబజారు రోడ్డు మీదనే వాహనాలను పార్కింగ్ చేయుచున్నారు. కాని ఉదయం సమయాల్లో మరియు సెలవుదినాల్లో కనీసం ఏ వాహనం కూడా రోడ్డు మీద ముందుకు కదలలేని పరిస్థితి లేదంటే ఇక్కడ రద్దీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. రైతుబజార్ దగ్గర పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. కొన్ని చర్యలు ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపించవచ్చు.

సూచనలు :-

1) రైతుబజారు మొదటి అంతస్తులో కూరలు, క్రింద పార్కింగ్, రెండవ అంతస్తులో హకర్స్ మరియు పండ్ల దుకాణాదారులను ఉంచాలి.

2) రైతుబజారు విస్తరణ అనే చర్య వల్ల ఆటు వినియోగదారుల సమస్యతో పాటు ట్రాఫిక్ సమస్యకి కూడా పరిష్కారం కూడా దొరుకుతుంది.

3) రైతుబజారును లెవెల్ నుంచి 1వ లెవెల్‌కు విస్తరించడం వల్ల బేస్మెంట్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పిస్తే ట్రాఫిక్ సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుంది. ఈ రైతుబజార్ విస్తరణ వల్ల పార్కింగ్ సమస్య తీరుతుంది.

4) చుట్టుపక్కల రోడ్డు మీద ఉన్న పూల మరియు పళ్ళ దుకాణాలకి కూడా లోపలే వ్యాపారానికి అవకాశం దొరుకుతుంది. ఇలా చేయడం వల్ల రోడ్డు మీద ఖాళీ ఏర్పడడం వల్ల ట్రాఫిక్ సమస్యకి కూడా పరిష్కారం లభిస్తుంది.

5) కార్గో లిఫ్ట్ ఏర్పాటు చేస్తే కూరలు, ఉల్లిపాయ బస్తాలు, బంగాళదుంపలు చాలా బాగా పైకి వెళ్ళాయి. అదే విధంగా పాసెంజర్ లిఫ్ట్ కూడా ఏర్పాటుచేస్తే దివ్యాంగులు, వృద్ధులు పార్కింగ్ నుంచి పైకి వెళతారు.

6) ఫిష్, చికెన్, మటన్ బజార్ కూడా మెయిన్ రోడ్డు పక్కనే దుర్గంధభరితంగా ఉంది. దానికి కూడా కొన్ని నిబంధనలు ప్రకారం వారికి ట్రైనింగ్ చేసి ఫ్రీజర్ మరియు చెడిపోని విధంగా కోల్డ్ స్టోరేజీలు ఉంచితే అద్భుతమైన ప్రాంతంగా ఉంటుంది.

7) నిధులు కూడా ఇబ్బంది లేకుండా సిఎస్ఆర్‌లో చేబడితే చాలా మంచి ప్రయోజనంతో పాటు సిఎస్ఆర్‌లో చేసిన వారికి కూడా మంచిపేరు వస్తుంది.

ఇది ప్రయోగాత్మకంగా చేస్తే రైతుబజార్లు దగ్గర ట్రాఫిక్ సమస్యతో పాటు, సుందర నగరం మరింత సుందరంగా ఉంటుంది. వెంటనే జీఏంసీ వారు చర్యలు తీసుకోకపోతే రోజు రైతుబజార్ దగ్గర రోజూ జరిగే ప్రమాదాలు ఇంకా ఎక్కువ అవుతాయి. ప్రజలకు మేలు చేయాలనే ప్రభుత్వ ఆలోచన సఫలీకృతం కాదు.

ఇట్లు

చెరువు రామకోటయ్య,

పూర్వ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ ఎండమెంట్స్,

ESI CENTRAL BOARD MEMBER,

BAI NATIONAL VICE PRESIDENT.

శ్రీ నూకాంబిక ఆలయ ధర్మకర్తల మండలి నియామక నోటిఫికేషన్ జారీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం శ్రీ నూకంబిక్మమ్మ వారి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ చట్టం 30 / 1987 నందలి సెక్షన్15 ప్రకారం ధర్మకర్తల మండలి నియామకం విశాఖపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమీషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, నే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ బక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

SREE VIJAYA REAL ESTATES
is promoted by experienced team of professionals having Successfully finished a number of Real Estate ventures for a decade.

తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో

ప్రశాంతమైన నివాసం.

తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 35 లక్షల రూపాయలకే (ప్రతీ రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస్ మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, ఫుల్లి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్నిరకముల రవాణా సౌకర్యాలు) పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

విశాఖ నగరంలో విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

Sree infra & శ్రీ విజయ రియల్ఎస్టేట్స్

24B/10/35, Panuganti vari st, RR pet, Eluru. W.G.dist.

Contact :

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488